



గోదావరిని ఆస్వాదిస్తూ.. ఆరగిద్దాం!?

గోదావరిలో విహారం.. అబ్బా ఎంత బాగుంటుందో.. అదే విహరిస్తూ తినడం ఉంటే ఇంకా బాగుంటుందనిపిస్తుందా..! కూటమి ప్రభుత్వం ఆ ఆనందాన్ని నిజం చేసింది.. పర్యాటక అభివృద్ధిలో భాగంగా గోదావరిలో ఫ్లోటింగ్ రెస్టారెంట్ ఏర్పాటు చేసింది.. 170 మంది ఒకేసారి గోదావరిని ఆస్వాదిస్తూ తినేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. శనివారం ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించగా..భక్తుల నుంచి అశేష స్పందన కనిపించింది.. అదే విధంగా ఆదివారం ఫ్లోటింగ్ రెస్టారెంట్‌ను ఆరంభించారు.. ఇప్పుడిప్పుడే మెల్లమెల్లగా పర్యాటక అభివృద్ధికి అడుగులు వేస్తున్నారు. - వివరాలు మెయిన్‌లో

ఏప్రిల్ నుంచి కొత్త టూరిజం పాలసీ : మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం,అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గోదావరి లోని బ్రిడ్జిలంకలో సిల్వర్ స్పూన్,ఆహ్వానం కిచెన్ ఫ్రాంచైజీస్ ఆధ్వర్యంలో ఓఅండ్ఎం విధానంలో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జిని ఆదివారం ప్రారం భించి మాట్లాడారు.వచ్చే ఏప్రిల్ నుంచి కొత్త టూరి జం పాలసీ అమల్లోకి వస్తుందని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంలో అభివృద్ధి చేస్తామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలోని దేవాదాయ, అటవీ శాఖ, వైద్య, పర్యాటక శాఖలతో కలిసి రాష్ట్రంలో ఎకో, అడ్వంచర్, వెల్‌నెస్, టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫ్లోటింగ్ రెస్టా రెంట్ పర్యాటకులకు మధురానుభూతి కలిగిస్తుంద న్నారు. ఆహ్వానం ఫ్రాంచైజీస్ దేశీయంగా మహానగ రాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు.సీఎం చంద్రబాబు హయాంలో తాము పర్యాటక రంగాన్ని ఓ మంచి ఆదాయమార్గంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందే అవ కాశాలు ఇక్కడ ఉన్నాయన్నారు.విశాఖపట్నం చిత్ర పరిశ్రమకు అనుకూలమన్నారు.ఈ కార్యక్ర మంలో పర్యాటక శాఖ ఈడీ ఎ.పద్మావతి,జీఎం రాజారామ్, ఆర్‌డీ స్వామినాయుడు, టూరిజం డైరె క్టర్ వాసి రెడ్డి రాంబాబు, ఆర్యాపురం బ్యాంక్ ఛైర్మన్ చల్లా శంకరరావు,డీటీఎం పి.వెంకటాచలం,ఆహ్వానం కిచెన్ ఫ్రాంచైజీస్ ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.



గోదావరిలో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ రెస్టారెంట్.. జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్ చిత్రంలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ తదితరులు

కేజీ కందిపప్పు రూ.67కే

- వచ్చే నెల రేషన్‌తో పంపిణీ
- జిల్లాకు 574 టన్నుల దిగుమతి

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని రేషన్‌కార్డు హోల్డర్లకు వచ్చే నెల 1నుంచి కేజీ కందిపప్పు ఇవ్వను న్నారు.గతంలో కూడా కందిపప్పు ఇచ్చే వారు. అయితే కందిపప్పు ధర భారీగా పెరగడంతో వైసీపీ ప్రభుత్వం పంపిణీని అస్తవ్యస్తం చేసింది. అంతే కాకుండా లబ్ధిదారులకు పంపిణీ చేయడం ఆపే సింది.చివరకు రేషన్ కందిపప్పు తిన డానికి ప్రజలు ఇష్టపడడం లేదనే ప్రచారం కూడా చేసింది. ఎవరైనా అడిగితే, అధికా రులు అదిగో వస్తుంది.ఇదిగో వస్తుందని అని చెబుతూ దాట వేసేవారు. తర్వాత బయట మార్కెట్‌లో సరఫరా ఏజెన్సీలే పెద్దల ప్రోద్బలంతో అమ్మేసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత కందిపప్పు కూడా సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన ప్పుడు కందిపప్పు ప్యాకెట్ల తూకాలలో తేడాలు రావడం, నాసిరకం పప్పు ఉండ డం గమనించారు. అంతే కాకుండా గొడౌన్లలో దాచిన పప్పును వెనక్కి రప్పిం చారు. ఇదిలా ఉండగా దీపావళి వెళ్లిన వెంటనే నవంబరు ఒక నుంచి మొదల య్యే రేషన్ పంపిణీలో కందిపప్పు ఇవ్వనున్నారు.ఈ మేరకు జిల్లాకు 574 టన్నుల కందిపప్పు వచ్చింది. జిల్లాలోని 5.75 లక్షల మంది రేషన్‌కార్డు దారులకు ఒక్కో కార్డుకు ఒక కేజీ వంతున పంపిణీ చేయనున్నారు. మార్కెట్‌లో అధికంగా ధర ఉన్నప్పటికీ రేషన్ ద్వారా కేవలం రూ.67కే కేజీ కందిపప్పు ఇవ్వనున్నారు.

నేడు పీజీఆర్ఎస్

కలెక్టరేట్‌లో అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం రూరల్ , అక్టోబ రు 27 (ఆంధ్రజ్యోతి) :జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్, మండల స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమ వారం యథాతథంగా నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ ,ఇతర జిల్లా అధికారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్‌లో ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరిస్తారని తెలిపారు.రెవెన్యూ, మునిసిపల్,మండలస్థాయి అధికారులు ఆయా కార్యాలయాలకు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు.




ఎస్పీ నరసింహ కిశోర్

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు మీరవద్దు

- లైసెన్స్ ఉంటేనే విక్రయించాలి
- నివాస ప్రాంతాల్లో షాపులొద్దు
- సమస్యలపై డయల్ 112: ఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో లైసెన్స్‌లు కలి గిన వారు మాత్రమే నిబంధనలకు లోబ డని బాణసంచా తయారీ,విక్రయాలు చే యాలని ఎస్పీ డి.నరసింహకిశోర్ పేర్కొ న్నారు.ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీపావళి నేపథ్యంలో బాణ సంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముం దస్తు చర్యలు చేపట్టాలని సూచిం చారు. జిల్లా అంతటా దీపావళి మందుగుండు సామగ్రి స్టోరేజ్ గొడౌన్లు, అమ్మ కాలు జరిగే ప్రదేశాలు తనిఖీ చేశామ న్నారు. బాణసంచా గొడౌన్లు, షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలన్నారు.ప్రతి బాణసంచా దుకాణం వద్ద అగ్నిమాపక యంత్రాలు, తగినంత పొడిఇసుక,నీళ్లు అందుబాటులో ఉండాల న్నారు. లైసెన్సులు కలిగి ఉన్న విక్రయ దారులు లైసెన్సులేని వ్యాపారులకు బాణ సంచా విక్రయించి,తద్వారా ఏదై నా ప్రమాదం సంభవిస్తే దానికి లైసె న్సు దా రులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా రహస్యంగా మందు గుండు సామగ్రి తయారు చేస్తున్నట్టు గాని,నిల్వ ఉంచినట్టు గాని సమాచారం ఉంటే 112కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



వంటింటికి.. దీపావళి!

ఉచితం సిలిండర్ వస్తుందా? రాదా.. వస్తే ఎవరికి..చాలా కాలంగా మహిళల్లో ఒక్కటే టెన్షన్.. ఆ టెన్షన్‌కు కూటమి ప్రభుత్వం ఫులిస్టాప్ పెట్టింది.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కొక్క పథకానికి దీపం వెలిగిస్తున్నారు.. రేపటి నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అందుబాటులోకి రానుంది.. సీఎం చంద్రబాబు వంటింటికి ఆర్థిక భరోసా ఇచ్చారని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మహిళల ఇంటి ఖర్చులు తగ్గించడానికి ఉమ్మడి రాష్ట్రంలో 'దీపం' పథకం ఆనాడు అమల్లోకి తెచ్చాం. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుంది. దీపం పథకం దీపావళి పండుగకు ఇళ్లల్లో వెలుగులు తెస్తుంది.వంట గ్యాస్ కోసం ఖర్చు చేసే డబ్బులను గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. అందుకే ఆర్థిక సమస్యలు ఉన్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టాం. - సీఎం చంద్రబాబు

31నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు

- నెరవేరిన కూటమి హామీ
- దీపావళికి దీపం పథకం
- మూడు సిలిండర్లకు ఓకే
- రేపటి నుంచి బుకింగ్స్
- 31 నుంచి సిలిండర్లు
- డీలర్‌కు చెల్లిస్తే..ఖాతాకు జమ
- జిల్లాలో 5 లక్షల లబ్ధిదారులు
- ఇంకనూ పూర్తికాని ఈకేవైసీ

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

ఎన్నికల హామీల అమలు విషయంలో కూట మి ప్రభుత్వం స్పష్టతతో అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్‌ని అమల్లోకి తీసుకొస్తోంది.ఈ క్రమంలో సూపర్ సిక్స్‌లో మహిళలకు ఇచ్చిన తొలి హామీని దీపావళి నుం చి అమల్లోకి తీసుకొస్తోంది.ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఉచిత సిలిండర్ తీసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తోంది.ప్రస్తుతం గ్యాస్ బండ ధర రూ.876లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.25 పోను రూ.851 పూర్తిరాయితీ ఉంటుంది. ఏడాదికి 3 సిలిండర్లు తీసుకోవచ్చు.వాస్తవానికి దీపం పథ కాన్ని గత టీడీపీ హయాం లో అమల్లోకి తెచ్చా రు.ఇప్పుడు మళ్లీ ఉచిత సిలిండర్లను ఇవ్వనుండ డంతో గృహిణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జిల్లాలో లక్ష మంది లబ్ధిపొందనున్నారు.

రేపటి నుంచి బుకింగ్స్

ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఇప్ప టికే ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఈ నెల 29 నుంచి బుకింగ్స్ ప్రారంభించనున్నారు. దీపావళి (31) రోజున రాష్ట్ర స్థాయిలో సీఎం చంద్రబాబు లాంచనంగా ప్రారంభించిన వెంటనే మొదటి ఉచిత సిలిండర్‌ని ఇళ్లకు డెలివరీ చేస్తారు. ఉచిత సిలిండర్ బుక్ చేసుకోగానే ఒక ఎస్ఎంఎస్ లబ్ధిదారుడి ఫోన్ నెంబరుకు వెళుతుంది. ఆన్‌లైన్‌లో గ్యాస్ సిలిండర్ ధర చెల్లించాలి. పట్టణాల్లో 24 గంటల్లో, గ్రామాల్లో 48 గంటల్లోపు ఆ సొమ్ము డీబీటీ విధానంలో లబ్ధిదారుడి ఖాతాలో జమవుతుంది. విధివిధా నాలపై ఇప్పటికే ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాలకు అనుగుణంగా పౌర సరఫరాల శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ ఉచిత సిలిండర్లలో మొదటి బండను మార్చి 31వ తేదీ లోపు, రెండోది జూలై 31, మూడోది నవంబరు 31వ తేదీలోపు ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఎదురైతే ఇబ్బంది పడకుండా ప్రభుత్వం టోల్ ఫ్రీ నెం.1967ని ఏర్పాటు చేసింది. లబ్ధిదారులు ఆ నెంబరులో సంప్రదించవచ్చు

ఈ-కేవైసీ అయితేనే ఉచితం..

ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందడానికి లబ్ధిదారులు వారికి సిలిండర్ సరఫరా చేస్తున్న గ్యాస్ డీలర్ వద్ద ఈ-కేవైసీ చేయి ంచుకోవాల్సి ఉంటుంది.జిల్లాలో సుమారు 5,53,000 తెల్లకార్డు దారులు ఉన్నారు. ప్రస్తుతం ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొ రేషన్‌తో కలిపి మొత్తం 41 డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో దీపం పథకం కింద సింగిల్ సిలిండర్లు 162702, డబుల్ సిలిండర్లు 23506 ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే పెద్ద సంఖ్యలో ఈ-కేవైసీ కావాల్సి ఉంది. మంగళవారం నుంచి బుకింగ్ ప్రారంభమవు తుంది. అంటే సోమవారం ఒకరోజే ఈ-కేవైసీకి సమయం ఉం టుంది. దీంతో పౌర సరఫరాల అధికారుల్లో హైరా నా మొద లైంది.ఎల్‌పీజీ కనెక్షను ఉన్న తెల్లరేషను కార్డుదారులకు ఈ-కే వైసీ పూర్తిచేయాలని ఆయా డీలర్లకు సూచించారు. ఈ-కేవైసీ చేయించుకోవాల్సిన వినియోగదారులు లక్షల్లో ఉండడంతో ఇబ్బందులు పడకుండా యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది.పౌర సరఫరాల జిల్లా అధికారి జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు 1,06,772 మా త్రమేనని చెప్పారు. డబుల్ సిలిండర్లు 12 వేలు, ఉజ్వల కనెక్షన్లు 23 వేలు ఉన్నాయన్నారు.ఈ లెక్క ప్రకారం చూస్తే తెల్లరేషను కార్డుదారులకు ఆయన చెప్పిన గ్యాస్ కనెక్షన్ల సం ఖ్యకు పొంతన కుదరకపోవడం గమనార్హం. అధికారులు పూర్తిగా సమాయత్తం కాకపోతే మహిళల నుంచి ప్రభు త్వంపై విమర్శలు వచ్చే అవకాశం ఉంది.అందువల్ల ప్రజా ప్రతినిధులు తమ బాధ్యత నిర్వర్తించాల్సిన అవసరం ఉంది.

మండలాల్లో రేషన్‌కార్డులు

మండలం	రేషన్‌కార్డులు
అనపర్తి	22184
బిక్కవోలు	21942
చాగల్లు	20262
దేవరపల్లి	24828
గోకవరం	22334
గోపాలపురం	20621
కడియం	28450
కోరుకొండ	26607
కొవ్వూరు	32484
నల్లజర్ల	26723
నిడదవోలు	33303
పెరవలి	22486
రాజమండ్రి రూరల్	50042
రాజమండ్రి అర్బన్	82513
రాజానగరం	35875
రంగంపేట	19332
సీతానగరం	23831
తాళ్లపూడి	16467
ఉండ్రాజవరం	23321
మొత్తం	553605

కూనవరంలో పెద్ద పులి 9



కార్పొరేట్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన జట్టు సభ్యులతో మంత్రి దుర్గేష్

క్రికెట్ విజేత ఎస్పీ 11 జట్టు

- నియోజకవర్గానికో క్రికెట్ స్టేడియం నిర్మిస్తాం : మంత్రి దుర్గేష్
- ముగిసిన కార్పొరేట్.. ప్రభుత్వ ఉద్యోగుల టోర్నమెంట్

రాజమహేంద్రవరంసిటీ,అక్టోబరు27(ఆంధ్ర జ్యోతి): క్రీడల ప్రోత్సాహానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను రూపొందించా యని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.రాజమహేంద్రవరం ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలో గ్రౌండ్స్‌లో బజాజ్ గ్లాడియేటర్స్ ఆధ్వర్యంలో గత రెండు నెలల కాలంగా జరుగుతున్న కార్పొరేట్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. టోర్నమెం ట్‌లో 8 జట్లు పాల్గొన్నాయి. ఎస్పీ 11 , కలెక్టర్ 11 జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. నిర్ణీత 20 ఓవర్లకు ఎస్పీ 11 జట్టు 165 పరుగుల చే సింది. కలెక్టర్ 11వ జట్టు 165 పరుగులను ఛేదించలేకపోయింది.దీంతో ఎస్పీ 11 జట్టు విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా బహు మ తి ప్రదానోత్సవ సభకు హాజరై విన్నర్ ,రన్నర్ జట్లుకు మంత్రి దుర్గేష్ బహుమతి ప్రదానం చేశారు. పోటీల్లో మ్యాన్‌ఆఫ్ ది సిరీస్‌గా వెంకటేష్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా రవి, బెస్ట్ బౌల ర్‌గా సీహెచ్ వెంకటేష్ నిలిచారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో క్రీడా కారుల కోసం మినీ స్టేడియంలు ఏర్పా టు చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఇటీ వల నిడదవోలులో ఒక మినీ స్టేడియం ఏర్పా టు చేసినట్టు తెలిపారు.కార్పొరేట్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులను ఒకతాటిపైకి తెచ్చి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన బాలాజీ, జేకేలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు వై.శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ తేజ, విన్నర్ జట్టు కెప్టెన్ సీహెచ్ వెంకటేష్, రన్నర్ జట్టు కెప్టెన్ బాపిరాజు ,ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కోరుకొండ మండలంలో రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం



రఘుదేవపురంలో పట్టుబడులు

ధర లేక దిగాలు!

- దళారి చెప్పిందే రేటు
- నష్టపోతున్న అన్నదాతలు
- బస్తాకు రూ.300 లాస్
- కొనుగోలు కేంద్రాల్లేక ఇక్కట్లు
- అయోమయంలో రైతులు

కోరుకొండసీతానగరం,అక్టోబరు 27 (ఆంధ్ర జ్యోతి) : అష్టకష్టాలు పడి పంట పండించా రు.. చివరకు అమ్ముకోవడానికి రైతులు అష్టక ష్టాలు పడుతున్నారు. దిగుబడి తగ్గిన నేప థ్యంలో కనీసం మద్దతు ధరకైనా ధాన్యం అమ్ముకుందామంటే ధర కూడా తగ్గిపోవడంతో ధాన్యపు రైతు దిగులు చెందుతున్నాడు.ధాన్యం ఉంచుకుందామంటే గొడౌన్లు లేకపోవడం, పం ట కోయకుండా ఉందామంటే గాలివానలు ఎప్పుడొస్తాయో తెలియక రైతులు కోతలకు దిగుతున్నారు. ఇదే అదునుగా కమీషన్ వ్యాపా రులు చెప్పిందే రేటుగా మారింది. మరో వైపు ప్రభుత్వం సాంబ, సన్న బియ్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్ర యించాల్సి వస్తోంది. వాళ్ళు చెప్పినదే ధరగా ఉంటుంది.కోరుకొండ, సీతానగరం మండలా ల్లోని పలు గ్రామాల రైతులు ధాన్యపు రాశు లను ఆర్అండ్‌బీ రోడ్లపైన పోసి మద్దతు ధరకు కళ్ళు కాయలు కాసేలా చూస్తున్నారు

దిగుబడుల్లేవ్..ధరా లేదు..

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి అధిక వర్షాల కారణంగా రైతులకు కష్టాలు ఆరంభమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి నెలా రెండు మూడు అల్పపీడనాల కారణంగా అధిక వర్షాలు కురిశా యి.దీంతో ఈ ఏడాది వరి దిగుబడి గణనీ యంగా తగ్గింది.గతేడాది ఎకరానికి 40 కాటాల నుంచి 50 కాటాల వరకు దిగుబడి వచ్చింది. ఈ ఏడాది ఎకరానికి 30 కాటాలు కూడా రావడం కష్టమైపోయిందని రైతు వాపోతున్నాడు. ఒక ఎకరాలో ధాన్యం పండించడానికి రూ.40 వేలు ఖర్చయినట్టు రైతులు చెబుతున్నారు. అధిక వర్షాల కారణంగా సగటున ఒక్కో ఎకరా నికి 10 నుంచి 15 కాటాల ధాన్యం దిగుబడి తగ్గింది.ఉన్న ధాన్యాన్ని అయినా మంచి ధరకు అమ్ముకుందామంటే దళారులంతా సిండికేట్‌గా మారి ధర తగ్గించేయడంతో రైతులు లబోదిబో మంటున్నారు. సాంబ పండించడానికి ఎకరాకు రూ.30 వేలు ఖర్చవుతుండగా శిస్తులు సౌలుకు రూ.40 వేలు కట్టాల్సి వస్తోంది. గతేడాది కాటా రూ.1800లకు అమ్మితే ఈ ఏడాది రూ. 1450లు మాత్రమే పలుకుతోంది. దీంతో చిన్న సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది ఎకరాకు సుమారు రూ.25 వేల వరకు ఆదాయం పడిపోయిందని రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.

బస్తాకు రూ.300లాస్

అక్టోబరు నెల ప్రారంభంలో సాంబ బీపీటీ 5204, సాంబ మసూరి, పయ్యే సాంబ వంటి సన్నవీడు రకాలను రైతులు ఎక్కువగా పండిం చారు.వాటిని ప్రభుత్వానికంటే ప్రైవేట్ వ్యాపా రులే ఎక్కువ ధరకు కొంటారని రైతులు ఆశిం చారు. అయితే మొదట్లో 75 కేజీల బస్తా ధాన్యాన్ని రూ.1700లకు కొన్న వ్యాపారులు కోతలు పెరిగే సమయానికి సిండికేట్‌గా మారి కాటా ధరను రూ.1700 నుంచి రూ.1400లకు తగ్గించారు.దీంతో ఒక్కో కాటా ధాన్యానికి రూ.300లు వంతున రైతులు నష్టపోయారు. పచ్చి ధాన్యాన్ని ఆరబెట్టుకుని నిల్వ చేసి అమ్ముకుందామంటే వాతావరణం సహకరిం చక తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. దిగు బడి లేక.. సరైన ధర లేక రైతులు లబోదిబో మంటున్నారు. మండలంలో ఇంతవరకు ఎక్కడా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయకపోవడంతో దళారుల ఇష్టా రాజ్యంగా మారిపోయింది. ఇప్పటికైనా ప్ర భుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారం భించాలని రైతులు కోరుతున్నారు.



కోటసత్తెమ్మకు పూజలు

నిడదవోలు, అక్టోబరు 27 (ఆంధ్ర జ్యోతి) : కోటసత్తెమ్మ ఆలయంలో ఆది వారం అమ్మవారికి విశేష పూజలు చేశా రు.ఉదయం సుప్రభాత సేవతో ప్రారం భమై ధూపహారతి, నిత్యా ర్చన, లలితా పారాయణం, సహస్రనామ కుంకుమ పూజలు చేశారు. అనంతరం అమ్మవా రికి క్షీరనివేదన మహానివేదన చేశారు. ప్రత్యేక పూలఅలంకరణలో ఉన్న అమ్మ వారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. ఆదివారం అమ్మ వారికి ఇష్టమైన రోజు కావడంతో పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆల యం కళకళలాడింది.ఆదివారం అమ్మ వారికి రూ.1,41,251ల ఆదా యం లభించినట్టు ఆలయ సహాయ కమిషన ర్, కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్య ప్రకాష్,ఛైర్మన్ రవిశంకర్ తెలిపారు.



కదలివచ్చిన.. కలెక్టరమ్మా

అప్సాగో పరిశ్రమ బాధితుల గోడు వినేందుకు కలెక్టరమ్మ కదలివచ్చారు.. ఆదివారమైనా పరిశ్రమను పరిశీలిం చారు.. లోటుపాట్లను పరిశీలించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. - వివరాలు 9లో



సరిపోదా ఆదివారం!

కాకినాడ సండే బజారు.. తెల్లవారుజాము 4 గంటల నుంచే సందడి

గుండు సూది నుంచి గునపం వరకు.. కొత్తవి, పాతవి అన్నీ ఒకేచోట దొరికే మార్కెట్

ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, సైకిళ్లు.. అబ్బో ఇలా చాలా.. అన్నీ కారుచౌక ధరల్లోనే

కార్పొరేషన్(కాకినాడ), అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): గుండు సూది నుంచి గునపం వరకు.. పాత సైకిల్ నుంచి మోపెడ్ వరకు.. మిక్సీ నుంచి మోటార్స్ వరకు.. బ్రాండెడ్ వస్త్రాలను పోలిన దుస్తుల నుంచి అందమైన ఫ్లవర్‌వాస్‌ల వరకు ఇలా ఒక్కటేమిటి చెప్పుకుంటూపోతే వందల్లో వస్తువులు గుట్టలు.. గుట్టలుగా కనిపిస్తాయి. పేదవాడు నుంచి సామాన్య మధ్యతరగతి వరకు వారి కలలను తీరుస్తాయి. ఇదంతా ఎక్కడో హైదరాబాద్ కోటిబజార్ అనుకుంటున్నారా కాదు కాకినాడ సండే బజార్‌లోనే ఇవన్నీ దొరుకుతాయి. ఆదివారం వచ్చిందంటే చాలు కాకినాడ మెయిన్ రోడ్డు అంతా చిరు వ్యాపారులతో వినియోగదారులతో సందడిగా కనిపిస్తుంది. అంతేకాదు తిరునాళ్లను తలపిస్తుంది. ఇక్కడ రూపాయి నుంచి వందలు, వేలల్లో అందరికీ సరసమైన ధరల్లో అందుబాటులో ఉంటాయి. వస్తువు నాణ్యతనుబట్టి బేరం ఆడుకునే సౌకర్యం ఉంది. కొత్తవీ, పాతవీ అన్నీ ఉంటాయి.

తెల్లవారుజామునే మొదలు

కాకినాడ మెయిన్‌రోడ్డు ఎల్ఐసీ ఆఫీస్ నుంచి జగన్నాథపురం వంతెన వరకు ఈ సండేబజార్ జరుగుతుంది. ఆదివారం తెల్లవారుజామున 4గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మెయిన్ రోడ్డంతా మార్కెట్‌లో సందడిగా ఉంటుంది. కొన్ని వస్తువుల వరకు తెల్లవారుజామున 3 గంటల నుంచి 5 గంటలు వరకు ప్రత్యేక బజారు ఒకటి నడుస్తుంది. ఇది ఉదయం 5 దాటితే క్లోజ్ అవుతుంది.

బ్రాండెడ్ వస్తువుల్ని తలపిస్తాయి..

ఇక్కడ బ్రాండెడ్ వస్తువులను పోలిన వస్తువులెన్నో లభిస్తాయి. దుస్తులు, షూస్, సైకిళ్లు, మోపెడ్స్ మిక్సీలు, గ్రైండర్లు, మొబైల్స్, గృహోపకరణాలు ఇలా ప్రతి వస్తువు బ్రాండెడ్‌తోపాటు నాన్ బ్రాండెడ్ కూడా ఉంటాయి. మార్కెట్‌లో సైకిళ్ల ధరకన్నా కొత్తవి కూడా చౌకగానే లభ్యమవుతాయి. పాత వస్తువులైతే వాటి కండీషన్‌ని బట్టి కొనుక్కోవచ్చు.

150 గ్రామాల నుంచి..

కాకినాడ పరిసర ప్రాంతాల్లోని సుమారు 150 గ్రామాల నుంచి ఈ సండేబజార్‌కు వివిధ రకాల వస్తువులు కొనుగోలుకు వ్యాపారులు, వినియోగదారులు తరలివస్తారు. యానాం, తాళ్లరేవు, ముమ్మిడివరం, ఎదురులంక వంటి గ్రామాలతోపాటు తుని, కోటనందూరు, అన్నవరం, కత్తిపూడి, గొల్లప్రోలు, చేబ్రోలు, పిఠాపురం, ప్రత్తిపాడు, సామర్లకోట, పెద్దాపురం వంటి పరిసర ప్రాంత ప్రజలంతా తెల్లవారుజామున 4 గంటలకే సండేబజార్‌కి వస్తుంటారు. కొన్ని వస్తువులు ఆ సమయంలో మాత్రమే దొరకడమే దానికి కారణం.

షోరూమ్‌లకు సెలవు కావడంతో..

నిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్డు ఆదివారం షోరూమ్‌లకు సెలవు కావడంతో సండేబజార్‌కి వెసులుబాటు లభించింది. దీంతో షోరూం వ్యాపారులతోపాటు హోల్‌సేల్ వ్యాపారులు కూడా సండేబజారులో తక్కువ ధరలకే వారి వద్ద ఉన్న బట్టలను, వస్తువులను ఇతరత్రా వాటిని విక్రయిస్తుంటారు. కంపెనీలో ఎక్స్‌పైరీ డేట్ దగ్గర పడుతున్న వస్తువులను కూడా ఇక్కడ తక్కువ ధరకు విక్రయిస్తారు. దీంతో సండేబజార్‌లో తక్కువ ధరలకే మంచి వస్తువులు దొరుకుతాయనే నమ్మకంతో ప్రజలు సండేబజారుపై ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. ఉదాహరణకు షోరూమ్‌లో రూ.8 వేల నుంచి 10 వేలు పెట్టి కొనుగోలు చేసే సైకిల్ సండేబజారులో రూ.5వేలకే లభిస్తుంది. షోరూమ్‌లో రూ.వెయ్యి నుంచి రూ.2 వేలకు కొనుగోలు చేసే షూ ఇక్కడ రూ.200 నుంచి రూ.500కే లభిస్తుంది. సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కంప్యూటర్ మౌస్‌లు, కీబోర్డులు ఇక్కడ తక్కువ ధరకే లభిస్తాయి. ఇంటి గృహోపకరణాలైతే చాలా తక్కువకే దొరికేస్తాయి.



బేరం కుదిరింది.. సైకిల్ బైక్ ఎక్కింది..



రేటు కారుచౌక.. రండిలా.. వస్త్ర దుకాణాల వద్ద రద్దీ



అన్ని సైజుల్లో వంట సామాన్లు.. విక్రయాలు జరుపుతున్న వ్యాపారి



పాతవే.. అన్నీ పనిచేసేవే.. సండేబజార్‌లో సెకండ్ హ్యాండ్ వస్తువులు



50.. 50.. 100.. ఏదైనా అదే ధర.. సండేబజార్ స్పెషల్



చింతూరు మండలంలో ఇంటింటా తిరుగుతూ యాచిస్తున్న గంగిరెద్దు, బసవయ్యలు

గంగిరెద్దుల.. జీవన యాత్ర!

- గంగిరెద్దుల వారికి ఇదే జీవనాధారం
- తరతరాలుగా ఇదే వృత్తితో జీవనం
- డోలు, సన్నాయిలతో కోలాహలం
- ప్రతి ఇల్లు సిరి సంపదలతో విరాజిల్లాలని దీవెన
- వారు మాత్రం పాత వస్త్రాలకే పరిమితం
- ఇదీ డూడూ బసవన్నల బతుకుపోరాటం



(చింతూరు-ఆంధ్రజ్యోతి)

గంగిరెద్దు.. నోరులేని మూగజీవి.. అయితేనేమి కొన్ని కుటుంబాలకు అదే జీవనాధారం. అందుకే వారికి గంగిరెద్దంటే ప్రాణంతో సమానం. వారు చిరిగిన వస్త్రాలు ధరించినా గంగిరెద్దుని మాత్రం నిత్య పెళ్లి కొడుకులా అలంకరిస్తారు. ఎందుకంటే అదే వారికి పెద్ద కొడుకంట. గంగిరెద్దు లేకుంటే తమకు జీవనమే లేదంటున్నారు. తరాలుగా తమ బతుకు ఇదేనంటున్నారు. పొట్టకూటి కోసం ఇల్లు, వాకిలి వీడి ఊరూరా తిరగాల్సిన దయనీయ స్థితి వారిది. అమ్మగారికి దండం పెట్టు... అయ్యగారికి దండం పెట్టు అంటుంటే గంగిరెద్దు ఆడడం చూడముచ్చటగా ఉంటుంది. కృష్ణా జిల్లా తిరువూరు మండలం గానుగపాడులో పలు కుటుంబాలు గంగిరెద్లపై ఆధారపడి జీవిస్తున్నాయి. వారిలో కొన్ని కుటుంబాలు ఏటా చింతూరు ఏజెన్సీకి వస్తాయి. ఈసారి సుమారు పది కుటుంబాలు ఇక్కడికి వచ్చాయి. దసరా నుంచి సంక్రాంతి వరకు ఆ కుటుంబాలు ఇక్కడి ప్రతి పల్లెల్లో తిరుగుతాయి. ఈ క్రమంలో ఎవరికి తోచింది వారికి ఇస్తుంటారు. రైతులు చేటలో ధాన్యం పోసి గంగిరెద్దుకు తినిపిస్తారు. అలా చేస్తే పంటలు బాగా పండుతాయని వారి నమ్మకం. ఇంట్లోని పాత వస్త్రాలను గంగిరెద్దు అలంకరణకు ఇస్తారు. రైతులు చేసిన దాన, ధర్మాలకు సంతోషం వ్యక్తం చేస్తూ బసవన్నలు దొరగారి ఇల్లు సిరి సంపదలతో కళకళలాడాలని దీవిస్తాయి. కాగా బసవయ్యల బతుకులు మాత్రం చిరిగిన వస్త్రాల వద్దే ఆగిపోతుంటాయి. ఊరూరా ప్లాస్టిక్ టార్పాలిన్లతో డేరాలు వేసుకొని అక్కడే వంట-వార్పు చేసుకుంటారు. చిమ్మచీకట్లోనే వారి కాపురం. వేకువనే మకాం నుంచి బయల్దేరి మధ్యాహ్నం వరకు ఇంటింటా యాచించడం వారి జీవన శైలి. ఇదంతా ఒక ఎత్తయితే గంగిరెద్దుకు శిక్షణ ఇప్పించడం మరో ఎత్తు. మంచి జాతి గిత్తని ఎంచుకోవడం మొదటిది. తర్వాత ప్రకాశం జిల్లా రాజనెల్లూరులో గంగిరెద్దులకు శిక్షణ ఇచ్చే గురువు వద్దకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. శిక్షణ ఇచ్చేందుకు గురువుకు దక్షిణ ఇచ్చుకోవాల్సి ఉంటుంది. ఒకింత స్థాయిని మించి (సుమారు రూ.25వేల దాకా) దక్షిణ ఉన్నప్పటికీ తప్పని స్థితి. శిక్షణ రెండు నెలల నుంచి ఒక్కోమారు ఏడాది కూడా ఇవ్వాల్సి ఉంటుంది. తరతరాలుగా ఇదే తమ జీవితం కావడంతో ఊరూరా కాలినడకన తిరిగి తిరిగి మోకాళ్లు అరిగిపోయి చివరకు నడవడానికి ఓపిక లేని స్థితిలో అవస్థలు పడుతుంటామని బసవయ్యలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అయినా ఈ వృత్తి తప్ప తమకు మరో దారి లేదంటున్నారు. ఏడాదిలో మూడు నుంచి నాలుగు నెలలపాటు పల్లెల్లో యాచించి మిగిలిన కాలంలో తమ ఊరిలో కూలి పనులకు వెళ్తామంటున్నారు. తమ కుటుంబాల్లో ఉద్యోగం చేసేవాళ్లే లేరని నిరాశ చెందుతున్నారు. ఆ భాగ్యం వారికెప్పుడు కలుగుతుందో మరి.





చింతూరులో వారి వలస గుడారాలు.. గంగిరెద్దులతో నడిచి నడిచి కాళ్లు వంకర్లు పోయిన దృశ్యం

యానాంలో ఘనంగా 'కవిసంధ్య' స్వర్ణోత్సవ సభ



కవిసంధ్య కవిత్వ పత్రిక తొలి సంచికను ఆవిష్కరిస్తున్న పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు



శిఖామణి సాహితీ పురస్కారాన్ని వాడ్రేవు చిన వీరభద్రుడు, యువ పురస్కారం పాయల మురళీకృష్ణకు అందజేసి సత్కరిస్తున్న దృశ్యం

యానాం, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): యానాం కేంద్రంగా వెలువడుతున్న కవిసంధ్య, కవిత్వపత్రిక స్థాపించి 50 సంచికలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో స్వర్ణోత్సవ సభను నిర్వహించారు. కవిసంధ్య సాహితీ సాంస్కృతిక సంస్థ యానాం-హైదరాబాద్ నిర్వహణలో ఇది జరిగింది. ఆదివారం ఉదయం కామిశెట్టివారి వీధిలోని గీతాభవన్‌లో కవిసంధ్య అధ్యక్షుడు శిఖామణి, పురస్కార కమిటీ అధ్యక్షుడు దాట్ల దేవదానం రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఆత్మీయ అతిథులుగా డాక్టర్ దీర్ఘాశి విజయ్ భాస్కర్, డాక్టర్ సి.మృణాళిని, డాక్టర్ వీరలక్ష్మీదేవి, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి మంగేష్, డాక్టర్ ఆర్.సీతారాం తదితరులు హాజరయ్యారు. ముఖ్యఅతిథులను నిర్వాహకులు సత్కరించారు. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడారు. కవితా సదస్సులు నిరంతరం కొనసాగాలని, అందుకు కావాల్సిన సహకారం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న పురస్కారం వచ్చేఏడాది నుంచి పెంచాలని, మహిళలకు ప్రత్యేకంగా పురస్కారం ఇవ్వాలని, ఇందుకు పెంచిన మొత్తం ఇస్తానని వెల్లడించారు. కవులు తక్కువ మందే ఉండవచ్చు కానీ వారు రాసిన కవితలు, కథల ప్రభావం లక్షలాది మందిపై ఉంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు కొంతభారం అనిపించినా ఇతరుల సహకారం ఉంటే మరికొంతమంది ముందుకు వచ్చి మరికొన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. శిఖామణి సాహితీ పురస్కారం-2024కు ప్రముఖ కవి, విమర్శకులు, అనువాదకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వాడ్రేవు చినవీరభద్రుడు మాట్లాడారు. శిఖామణితో 35 ఏళ్ల అనుబంధమన్నారు. తనకు సమ వయస్కుడైన కవి తన పేరుమీద పురస్కారం ఇవ్వడానికి ఎంతో ఔదార్యం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కవులు మధునాపంతులు సత్యనారాయణమూర్తి, డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి, మురళీశంకర్, సుంకర గోపాల్, బొల్లోజు బాబా, సీహెచ్ రాం, అశోక్ పాల్గొన్నారు.

కవిసంధ్య ప్రతిభా పురస్కార గ్రహీతలు వీరే

ఈ సందర్భంగా 13మంది (వచన, అభ్యుదయ, పత్రికా, లఘు కవిత, దళిత సాహిత్యం)కి ముఖ్యఅతిథులు కవిసంధ్య ప్రతిభా పురస్కారాలు అందజేశారు. వీరిలో కొమ్మవరపు విల్సన్ రావు, కపిల రాంకుమార్, పోనుగుమట్ల విష్ణుమూర్తి, ఎన్.ఈశ్వర రెడ్డి, కాళ్లకూరి శైలజ, జీవీ రత్నాకర్, మార్ని జానకిరామచౌదరి, మోకా రత్నరాజు, సరికొండ నరసింహరాజు, కోలాటి పెద్దిరాజు, కొండూరి రమరాజు, పీవీ రమణ, ఎస్‌వీ రామశాస్త్రి ఉన్నారు.

- కవిసంధ్య తొలి స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ
- శిఖామణి సాహితీ, యువ పురస్కారం అందజేత

కవిసంధ్య తొలి, స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ

కవిసంధ్య కవిత్వ పత్రిక తొలి సంచికగా యుగకర్త కందుకూరి వీరేశలింగం పంతులు ముఖచిత్రంతో 16 పేజీల పత్రికను, కవిసంధ్య 136 పేజీలతో స్వర్ణోత్సవ సంచికను ముఖ్యఅతిథి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆవిష్కరించి అతిథులకు అందజేశారు. శిఖామణి మలయాళ కవిత్వం సంచికను ప్రముఖ కవి డాక్టర్ ఆర్.సీతారాం ఆవిష్కరించారు. కవిసంధ్య డిజిటలైజేషన్‌ను వక్తలు ఆవిష్కరించారు.

శిఖామణి సాహితీ, యువ పురస్కారం

ప్రతిఏటా సాహిత్యంలో జీవనసాఫల్య కృషికి ఇచ్చే శిఖామణి సాహితీ పురస్కారం-2024కు వాడ్రేవు చిన వీరభద్రుడు, కవిత్వంలో యువ కవులకు ఇచ్చే శిఖామణి యువ పురస్కారం-2024కు యువకవి, విమర్శకుడు, విజయనగరం తెలుగు అధ్యాపకుడు పాయల మురళీకృష్ణకు అందజేశారు. అవార్డులో పదివేల నగదు, మెమోంటో, సన్మాన పత్రాలను అందజేశారు.

బ్రదర్...డ్యాన్స్ సూపర్

తుని డిపో బస్సు కాంట్రాక్ట్ డ్రైవర్ డ్యాన్స్ నెట్టింట వైరల్

ప్రశంసిస్తూ 'ఎక్స్'లో మంత్రి లోకేశ్ ట్వీట్

ఉద్యోగానికి రావొద్దంటూ డిపో సీఐ మౌఖిక ఆదేశాలు!

తుని రూరల్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని ఆర్టీసీ డిపో కాంట్రాక్ట్ డ్రైవర్ నేతల లోవరాజు డ్యాన్స్‌కు మంత్రి లోకేశ్ ఫిదా అయ్యారు. విద్యార్థుల ప్రత్యేక బస్సు వెళ్తుండగా ఆ దారిలో ఓ భారీ వాహనం అడ్డువచ్చి గంటసేపు ఆగిపోవాల్సి వచ్చింది. ఈ మధ్యలో అతడు దేవర సినిమా పాటకు డ్యాన్స్ వేసి విద్యార్థులను ఉర్రూతలూగించాడు. మూడు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన నెట్టింట వైరల్‌గా మారింది. మంత్రి లోకేశ్ కూడా డ్రైవర్ డ్యాన్స్‌ను మెచ్చుకుంటూ ట్వీట్ చేశారు. దీంతో డ్రైవర్ లోవరాజు ఎనలేని ఆనందం పొందాడు. కానీ, ఆ డ్రైవర్ విధి నిర్వహణలో అలక్ష్యం వహించాడని భావించిన డిపో సీఐ అతడిని డ్యూటీకి రావొద్దంటూ మౌఖికంగా ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం.

కాకినాడ జిల్లా తుని డిపోలో లోవరాజు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మూడు రోజుల క్రితం అతడు రౌతులపూడి నుంచి స్కూల్, కాలేజ్ విద్యార్థులను ఎక్కించుకుని తునికి వస్తున్నాడు. ఆ మార్గం సింగిల్ రోడ్డు కావడంతో కోడూరు సమీపంలో బస్సుకు ఎదురుగా భారీ వాహనం నిలిచిపోయింది. దీంతో బస్సు ముందుకు వెళ్లలేక వెనక్కి రాలేని పరిస్థితి ఏర్పడింది. భారీ వాహనాన్ని కదిలించేందుకు గంటకు పైగా సమయం పడుతుందని తెలియడంతో బస్సులోని విద్యార్థులను ఎంటర్‌టైన్ చేయాలనుకున్న డ్రైవర్ బస్సుకు ఎదురుగా దేవర సినిమా పాటకు డ్యాన్స్ వేశాడు. దాన్ని వీడియో తీసిన విద్యార్థులు వైరల్ చేయడంతో లోవరాజు టాలెంట్ మంత్రి దృష్టికి వెళ్లగా ఆయన అభినందిస్తూ శనివారం రాత్రి 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. కాగా, డ్రైవర్ విధి నిర్వహణలో అలక్ష్యం వహిస్తూ ప్రయాణికులను నిర్లక్ష్యం చేస్తున్నాడంటూ కొందరు ఈ వీడియోను వైరల్ చేశారు. కొన్ని లోకల్ పత్రికల్లో దీనిపై వార్తలు ప్రచురితమయ్యాయి. ఇవి గమనించిన తుని డిపో సీఐ అతడిని డ్యూటీకి రావొద్దంటూ ఆదేశాలు ఇచ్చారని తెలిసింది. వాస్తవానికి అది విద్యార్థుల స్పెషల్ బస్సు మాత్రమేనని, ఈ ఘటన సమయంలో ఆ మార్గంలో వాహనం గంటసేపు ఆగిపోయిందని, అప్పుడే డ్రైవర్ డ్యాన్స్ వేశాడని తెలిసింది. దీనిపై డిపో డీఎంను ప్రశ్నించగా అతడు కాంట్రాక్ట్ డ్రైవర్ మాత్రమేనని, అతడిని సస్పెండ్ చేసే అవకాశం లేదని, అలా చేసినట్టు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు.



డ్రైవర్ లోవరాజు



మూడురోజులక్రితం బస్సు ఎదురుగా డ్యాన్స్ చేస్తున్న డ్రైవర్ లోవరాజు

దివాన్‌చెరువుకు చేరిన అయ్యప్పభక్తుల

శబరిమల సైకిల్‌యాత్ర

దివాన్‌చెరువు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): అయ్యప్పమాల ధరించిన కాకినాడ జిల్లాలోని తుని, కోటనందూరు మండలాలకు చెందిన ఐదుగురు భక్తులు శబరిమలకు సైకిల్ యాత్ర చేపట్టారు. జాతీయ రహదారి మీదుగా ప్రయాణిస్తూ ఆదివారం దివాన్‌చెరువుకు చేరుకున్న తుని మండలం డి.పోలవరానికి చెందిన బండారు రవి గురుస్వామి, స్వాములు చింతల ప్రసాద్, మదనాడ సాయి, కోటనందూరు మండలం బిళ్లనందూరుకు చెందిన రుత్తల దుర్గాప్రసాద్, బొత్స నాగేశ్వరరావులను ఆంధ్రజ్యోతి పలకరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26న నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించామన్నారు. రోజుకు వంద కిలోమీటర్ల చొప్పున యాత్ర సాగించి వచ్చేనెల 15కి చేరుకుంటామన్నారు. తొలిరోజైన శనివారం మధ్యాహ్నం సమయంలో యాత్ర ప్రారంభించామన్నారు. ఆదివారం నుంచి రోజుకు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తామన్నారు. రోజూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు యాత్ర సాగించి మార్గమధ్యలోని స్వాముల పీఠాల వద్ద హారతులు ఇస్తామన్నారు. రాత్రి సమయంలో స్వాముల పీఠాల వద్ద బస చేస్తున్నామని చెప్పారు. ఈ యాత్రలో తాము విజయవాడ, తిరుపతి, శ్రీశైలం, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, పళని, ఎరుమేళిలను సందర్శిస్తామన్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటూ పంబ వరకూ సైకిల్ యాత్ర సాగిస్తామన్నారు. అక్కడి నుంచి నడక మార్గాన శబరిమల చేరుకుని అయ్యప్పస్వామిని దర్శించుకుంటామని తెలిపారు.

ఇరుముడితో విమాన ప్రయాణంపై హర్షం: అయ్యప్ప భక్తులు ఇరుముడితో విమానంలో ప్రయాణాన్ని సులభతరం చేయడంపై టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి డైరెక్టరు వంకమల్లికార్జునస్వామి (మల్లిబాబు) హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఇరుముడిని సౌలభ్యంగా తీసుకు వెళ్లడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



శబరిమలైకి సైకిల్ యాత్ర చేస్తున్న అయ్యప్పస్వాములు

కొత్త బస్సులు ప్రారంభం


కొత్త బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

అన్నవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానం రూ.82లక్షలతో నూతనంగా కొనుగోలు చేసిన రెండు బస్సులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించేందుకు తానెప్పుడూ సిద్ధమని చెప్పారు. కార్యక్రమంలో ఈవో రామచంద్రమోహన్, చైర్మన్ ఐవీ రోహిత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సత్య దీక్షలు ఆరంభం


ప్రధానాలయం ముందు సత్యదీక్షాపరులు

అన్నవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడికి అత్యంత ప్రీతికరమైన సత్య దీక్షలను ఆదివారం భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. వేకువజామున శిరస్నానం చేసి పసుపు రంగు వస్త్రాలు ధరించి మాలలు వేసుకున్నారు. అడ్డతీగలలో పవనగిరి స్వామీజీ 600 మంది గిరిజనులు, ప్రత్తిపాడు, జగ్గంపేట మండలాల్లో ప్రచారకర్త కృష్ణబాబు ఆధ్వర్యంలో ప్రజలు, రత్నగిరి ఉద్యోగులు, అన్నవరంలో గ్రామస్తులు దీక్ష తీసుకున్నారు. మహిళల కోసం 18 రోజుల దీక్షను వచ్చే నెల 6వ తేదీన, 9 రోజుల దీక్షను 14న తీసుకుంటారు. 23న ఇరుముడి సమర్పణతో విరమిస్తారు.

కార్తీక మాసోత్సవాలకు సిద్ధం

భక్తులకు సౌకర్యాల కల్పనపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే అధ్యక్షతన పలు శాఖల అధికారులతో అన్నవరం దేవస్థానం ఈవో, చైర్మన్ రోహిత్ సమీక్ష

అన్నవరం, అక్టోబరు 27: కార్తీక మాసంలో సత్యదేవుని సన్నిధికి లక్షలాదిగా విచ్చేసే భక్తులకు సౌకర్యాల కల్పన, తెప్పోత్సవం, గిరిప్రదక్షణలపై ఆదివారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అధ్యక్షతన ఈవో, చైర్మన్, పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈవో రామచంద్రమోహన్ మాట్లాడుతూ పర్వదినాల్లో వ్రతం టిక్కెట్ల కౌంటర్‌ను రాత్రి 10 గంటలకు ప్రారంభించి 12 గంటల నుంచి వ్రతాలు, ఒంటి గంట నుంచి సర్వదర్శనాలను ప్రారంభిస్తామన్నారు.

- ఎటువంటి తొక్కిసలాట జరగకుండా తిరుమలలో మాదిరిగా కంపార్ట్‌మెంట్, క్యూలైన్లలో భక్తులు కూర్చునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.
- రూ.1.43 కోట్లతో పర్మినెంట్, తాత్కాలిక సదుపాయాలు సమకూర్చామన్నారు. పర్వదినాల్లో సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బందిని అదనంగా నియమించామన్నారు. మిగిలిన కార్యకలాపాలకు సింహాచలం దేవస్థానం నుంచి పలువురు ఉద్యోగులను డిప్యుటేషన్‌పై తీసుకుంటామన్నారు. ప్రధాన మార్గాల్లో సమాచార కేంద్రాలు, భక్తులు అధికంగా ఉండేచోట్ల మరుగుదొడ్లు, స్నానపు గదులు తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ.300 వ్రతం భక్తులకు 9 మండపాలు సిద్ధం చేయగా... ఏక కాలంలో సుమారు 3,500 వ్రతాలు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు.
- కార్తీక పౌర్ణమి రోజైన నవంబరు 15వ తేదీ ఆచార సంప్రదాయలను గౌరవిస్తూ ఉదయం 7.30 గంటలకు పల్లకిలో స్వామి, అమ్మవార్లకు గిరి ప్రదక్షిణ చేయిస్తామన్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సత్య రథంతో భక్తులతో గిరి ప్రదక్షిణ నిర్వహిస్తామన్నారు. తద్వారా దర్శనాలు, వ్రతాలు చేయించుకునే భక్తులు, గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల తాకిడి తగ్గి స్వామిని ప్రశాంతంగా దర్శించుకునే వీలుంటుందన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఈవో, చైర్మన్, వివిధ శాఖల అధికారులు

- సత్యగిరి నుంచి రత్నగిరికి చేరుకునే వారికి ఉచిత వాహన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఉచిత బస్సులు తిరుగుతుండగా టాటా మ్యాజిక్ వాహనాలను అదనంగా అందుబాటులో ఉంచుతామన్నారు. కొండ దిగువ నుంచి, రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు..
- గిరిప్రదక్షిణ మార్గంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని ప్రత్తిపాడు సీఐ సూరి అప్పారావు కోరగా ఈవో అంగీకరించారు. భక్తులు బసచేసే ప్రదేశాలు, అధికంగా సంచరించే ప్రాంతాల్లో అధిక నిఘా పెడతామని, దేవస్థానం సహకరించాలని కోరారు.
- కొండ దిగువన మెయిన్‌రోడ్డు ఆక్రమణకు గురికాకుండా, దుకాణ సముదాయాలు రోడ్డుపైకి రాకుండా, ట్రాఫిక్‌కి ఇబ్బం ది లేకుండా చూస్తామని రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ శాఖ అధికారులు తెలిపారు.
- నిరంతరం బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్‌శాఖ అధికారులను, కొండ దిగువ, కొండపైన, సత్యగిరిపై ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను కోరారు.
- తెప్పోత్సవానికి పంపా సరోవరంలో తగినంత నీటి నిల్వలు ఉండేలా చూడాలని, లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఈవో కోరారు.
- అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో ఉండి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎమ్మెల్యే సత్యప్రభ సూచించారు. సమావేశంలో దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ఆర్డీవో శ్రీరమణి, అన్నవరం ఎస్‌ఐ హరిబాబు, దేవస్థానం ఇంజనీరింగ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉత్సవమూర్తులను అభిషేకిస్తున్న అర్చకస్వాములు, కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు

కళ్యాణం కమనీయం

- **ఏడవ రోజుకు వాడపల్లి వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు**
- **స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండారు దంపతులు**
- **రాజాధిరాజ అలంకరణలో శ్రీవారు**
- **గజవాహన సేవలో పాల్గొన్న భక్తులు**

ఆత్రేయపురం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఏడవ రోజైన ఆదివారం లోక కల్యాణార్థం శ్రీనివాసుని కల్యాణం రమణీయంగా జరిగింది. స్వామివారి మూల విరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారిని స్వర్ణశోభితుడిని చేసి పుష్పాలతో అలంకరించారు. వసంత మండపంలో ఉత్సవ మూర్తులు కొలువుదీరారు. వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఖండవల్లి వరప్రసాదాచార్యులు బ్రహ్మత్వంలో వేద పండితులు, అర్చకులు సంకల్పం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచామృత మంటపారాధన, మహాస్నపనం, ప్రధాన హోమాలు జరిపారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు-కమలారాణి దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. జగత్ కల్యాణార్థం స్వామివారి కల్యాణాన్ని ఎమ్మెల్యే బండారు దంపతులు, ఉప కమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు-కనకదుర్గాదేవి దంపతులు జరిపించారు. వేదమంత్రాలు, మేళతాళ మంగళ వాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ మంగళసూత్ర ధారణ, తలంబ్రాల తంతును కనులారా వీక్షించిన భక్తులు తన్మయత్వం పొందారు.

ఆదివారం రాత్రి శ్రీవారు రాజాధిరాజ అలంకరణలో గజవాహనంపై ఆశీనులై తిరువీధుల్లో విహరించారు. వేదఘోష, మంగళవాయిద్యాలు, బాణసంచాకాల్పుల నడుమ శ్రీవారు భక్తులకు అభయహస్తం అందించారు. ముదునూరి వెంకట్రాజు-సత్యశ్రావణి దంపతులు, కాయల జగన్నాథం-మంగాదేవి దంపతులు పాల్గొన్నారు.


రాజాధిరాజ అలంకరణలో శ్రీవారు


గజవాహన సేవలో పాల్గొన్న భక్తులు

కేరళ వాయిద్యాలు, మహారాష్ట్ర వాయిద్యం, హనుమాన్ వేషధారణ, మహిళల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పుష్పాలతో అలకరించిన ఫొటో షూట్ వద్ద భక్తులు సందడి చేశారు. ఫల, పుష్ప, విద్యుత్ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

వాడపల్లిలో నేడు ...

బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన సోమవారం తోమాల సేవ, మహా సుదర్శన హోమం, కల్ప వృక్ష వాహనసేవ, చూర్ణోత్సవం, రాత్రి కల్కి అలంకరణలో అశ్వ వాహన సేవ.

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

పోర్టు సిటీ (కాకినాడ), అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లోగోను కాకినాడ వెంకటరత్నపురంలోని దంటు కళా క్షేత్రంలో ప్రముఖ సినీ నటుడు గౌతంరాజు, కాకినాడ నగర సాహితీ స్రవంతి అధ్యక్షుడు మార్ని జానకిరామ్‌చౌదరి ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌతంరాజు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత కొత్తగా అసోసియేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. ఇందులో భాగంగా 2021లో రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో నటులందరికీ ఇళ్ల స్థలాలు, వైద్య సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో డబ్బింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఇన్‌చార్జి ఎం.సురేష్, జయకుమార్, కర్నాటి శ్రీనివాస్, వర్మ, వాసు, చంద్రరావు, గవర్రాజు, యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్ సంయుక్త కార్యదర్శి నాదెళ్ల ప్రభుదాస్, రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.



లోగోను ఆవిష్కరిస్తున్న ప్రముఖ సినీ నటుడు గౌతంరాజు


స్వాధీనం చేసుకున్న మోటారు సైకిళ్లు

జి.మేడపాడు శివారులో పేకాట శిబిరంపై పోలీసుల దాడి

21 మంది అరెస్టు

రూ.84,500 నగదు స్వాధీనం

సామర్లకోట, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం జి.మేడపాడు శివారున పెద్ద ఎత్తున పేకాట శిబిరం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో సామర్లకోట పోలీసులు ఆదివారం రాత్రి అకస్మికంగా దాడులు చేశారు. పేకాడుతున్న 21 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.84,500 స్వాధీనం చేసుకున్నారు. 15 మోటారు సైకిళ్లు, 15 సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. జి.మేడపాడులో ఒక రాజకీయ పార్టీకి చెందిన ప్రముఖుడి అతిథి గృహంలో కొంత కాలంగా పేకాట జరుగుతోంది. నిర్వాహకులు, స్థానికులు మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో అందిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. పట్టుబడిన వారిలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు వున్నారు.

కమిటీ వేశాం... సమస్యలు పరిష్కరిస్తాం

అస్సాగో ఇథనాల్ పరిశ్రమ కాలుష్య కారకాలపై నిజ నిర్ధారణ చేస్తాం

గుమ్మళ్లదొడ్డిలో పర్యటించిన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి

వేరేచోటకు తరలించాలని వేడుకున్న స్థానికులు

గోకవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో అస్సాగో ఇథనాల్ పరిశ్రమ ద్వారా తలెత్తుతున్న ఇబ్బందుల తొలగింపునకు తగిన చర్యలు తీసుకుంటామని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కాలుష్యకారక పరిశ్రమను తరలించాలని డిమాండు చేస్తూ ఐదు రోజులు నిరవధిక దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిశ్రమ సమీపంలో ఉన్న ఎస్సీ పేటలో కలెక్టర్ ఆదివారం కలియతిరిగారు. పరిశ్రమ నుంచి వస్తున్న దుర్వాసన, శబ్దాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అనంతరం రామాలయం వద్దకు చేరుకుని దీక్ష చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్, సామాజిక ఉద్యమనేత పాటంశెట్టి సూర్యచంద్ర, ఆమె సతీమణి శ్రీదేవి, బాధితులతో మాట్లాడారు. అధికారులు, స్థానికులతో కూడిన ఓ కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇందులో పి.ప్రదీప్‌కుమార్ (పరిశ్రమల శాఖ సహాయ సంచాలకుడు), ఆర్.త్రినాథ్, శేఖర్ (పరిశ్రమల తనిఖీ విభాగం), జి.స్వాతి (పర్యావరణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), గ్రామస్తుల తరపున సీహెచ్ చినబాబు, బూలా అబ్బులు, ఎ.కృష్ణప్రసాద్, రెడ్డి నారాయణ, పెద్ది నాగలక్ష్మి వున్నారు. వారంతా పరిశ్రమ లోపల, బయట ఏం జరుగుతోందో తెలుసుకుంటారని చెప్పారు. ఏఏ పదార్థాలను వినియోగిస్తున్నారు... తద్వారా వచ్చే వ్యర్థ పదార్థాలు, వ్యర్థ నీటిని బయటకు తరలించేందుకు యాజమాన్యం ఏఏ చర్యలు చేపట్టిందో కమిటీ ద్వారా బహిర్గతమవుతుందన్నారు. పరిశ్రమ నుంచి దుర్వాసన వస్తోందా, వస్తే ఎంతమేర వెదజల్లుతుందో కమిటీ నిజ నిర్ధారణ చేస్తుందన్నారు. కమిటీ ఇచ్చిన నివేదిక ద్వారా పరిశ్రమ నిర్వాహకులపై తదుపరి చర్యలు ఉంటాయని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు.

కాగా కలెక్టర్ వస్తున్నారని సమాచారం తెలుసుకున్న గుమ్మళ్లదొడ్డి, అచ్చుతాపురం, బావాజీపేట, వెదురుపాక గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు గుమ్మళ్లదొడ్డి చేరుకున్నారు. ఇథనాల్ పరిశ్రమ వల్ల పడుతున్న ఇబ్బందులను ఆమెకు స్వయంగా తెలియజేయాలనే కుతూహలాన్ని ప్రదర్శించారు. ఇప్పటికే అనేక మంది రోగాలబారిన పడ్డారని బాధితులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన పరిశ్రమను తక్షణం వేరే ప్రాంతానికి తరలించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.

కాగా తాము ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్నా స్థానిక ఎంపీటీసీ పత్తా లేకుండా పోయారంటూ గ్రామస్తులు మండిపడ్డారు. కలెక్టర్ పర్యటన ముగిసిన అనంతరం అక్కడే ఉన్న ఎంపీటీసీ కోట సత్యవతిపై స్థానికులు తిరగబడ్డారు. పరిశ్రమ నిర్వహణను వ్యతిరేకిస్తూ ఉద్యమం చేస్తుంటే మీరు ఏమయ్యారని నిలదీశారు. అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకుని ఎంపీటీసీని ఇంటికి పంపించేయడంతో వివాదం సద్దుమణిగింది.


గుమ్మళ్లదొడ్డి గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి


ఎంపీటీసీ సత్యవతిని చుట్టుముట్టిన స్థానికులు


కూనవరం క్రాస్‌రోడ్డు దగ్గర వాహనాలు వెళ్లకుండా పహారా కాసిన పోలీసులు, ఫారెస్టు అధికారులు

అదిగో పులి

బురదగూడెం పరిధిలో కనిపించిందన్న వీఆర్ పురం వాసులు

కూనవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఇన్ని రోజులూ అడవిలో తిరిగిన పులి ఇప్పుడు బాహ్య ప్రపంచంలోకి అడుగుపెట్టింది. బురదగూడెం వద్ద పులి రోడ్డు దాటుతూ కనిపించిందని వీఆర్ పురం మండల వాసులు అటవీ శాఖ అధికారులకు తెలియజేశారు. దీంతో కూనవరం మండలంలో పులి తిరుగుతోందనేది వాస్తవమైంది. రాత్రి వేళలో చింతూరు, కూనవరం ఎటువంటి వాహనాలు తిరగకుండా ఎస్‌ఐ లతాశ్రీ, డీఎఫ్‌వో భవిత కూనవరం క్రాస్‌రోడ్డు వద్ద ఆదివారం అర్ధరాత్రి పహారా కాశారు. పోలీసులు, ఫారెస్టు అధికారులు ఎటువంటి వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

బాలబాలాజీకి తిరుమంజన సేవ

అప్పనపల్లిలో రెండో రోజుకు పవిత్రోత్సవాలు

మామిడికుదురు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లి బాలబాలాజీ ఆలయంలో పవిత్రోత్సవాలు ఆదివారం రెండో రోజుకు చేరుకున్నాయి. స్వామివారికి పంచామృతాలతో తిరుమంజన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో పాటు పలు పూజలు జరిపారు. 27 కలశలతో పంచామృతాలు, పదకొండు రకాల పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలు, ఉద్ధ జలాలతో స్నపన తిరుమంజన సేవ వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ సహాయ కమిషనరు ఎం.సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా పవిత్రోత్సవాలను కనుల పండువగా నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తులు వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం వివిధ ఆర్జిత సేవలు, టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.1,586,949 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనరు తెలిపారు. భక్తులకు ఏవిధమైన ఇబ్బంది కలగకుండా ఈవో, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.




స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు, హోమం జరిపిస్తున్న వేద పండితులు

సైసై జోడెడ్లా బండి




ఈ ఫొటోని చూస్తే జోడెడ్లు వెళ్తున్నట్టు ఉంది కదూ... కానీ ఇవి నిజం ఎద్దులు కావు. కాకినాడ జిల్లా పరిషత్ సెంటరు నుంచి ఇంద్రపాలెం వైపు ఓ వాహనంపై వెళ్తున్నాయి. వెనుక భాగంలో ఆవు, దూడ ఉన్నాయి. వీటిని ఓ శుభ కార్యక్రమంలో ప్రదర్శనకు ఉంచేందుకు తీసుకెళ్తున్నారు. ఆకర్షణీయంగా ఉన్న ఈ రథాన్ని అటుగా వెళ్తున్న వారు ఆసక్తిగా తిలకించారు. మరికొందరైతే సెల్ఫీలు కూడా తీసుకున్నారు.

ఆంధ్రజ్యోతి- సర్పవరం జంక్షన్ (కాకినాడ)

డీవైఎఫ్ఐ నూతన జిల్లా కన్వీనింగ్ కమిటీ ఎన్నిక

రాజమహేంద్రవరంఅర్బన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) తూర్పుగోదావరి జిల్లా నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా కన్వీనర్‌గా వి.రాంబాబు, కో కన్వీనర్లుగా డి.అశోక్‌కుమార్, జి.ప్రసన్నకృష్ణలను ఎన్నుకున్నారు. కన్వీనింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

'చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలి'

రాజమహేంద్రవరంకల్చర్, అక్టోబరు 27 : మోరంపూడి శ్రీ చైతన్య టెక్నో స్కూలులో ఆదివారం జరిగిన హెల్దీ ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం జరిగింది. ప్రిన్సిపాల్ జి.లక్ష్మీసౌజన్య పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరం,మానసిక బుద్ధి వికాసం, మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడతాయన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నందుస్ డెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్ త్రిపురనేని స్రవంతి మాట్లాడుతూ నేడు ఎక్కువ మంది దంత సంబంధిత రోగాలకు గురవుతున్నారన్నారు.

ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలి

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం సీట్లను ఉచితంగా కేటాయింపు జీవో అమలుచేయాలని ఉచిత విద్య విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షుడు కొమ్ము సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సుధీర్, అంబేద్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం గోరక్షణపేటలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత సీట్లకు సంబంధించి రాష్ట్రంలో గత మూడేళ్లగా ఎలాంటి అడ్మిషన్లు జరగడం లేదన్నారు. డీఈవోలు ఈ విషయంలో తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటున్నారని, దీనివల్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత సీట్ల కేటాయింపు జీవో ఆర్‌టీఈ 12 (1) సీ అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు చెందిన వేలాదిమంది విద్యార్థులు రోడ్డునపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ జీవోను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నరసన్న డార్మెటరీ నిరుపయోగం

• ఆరేళ్లు పూర్తయినా ప్రారంభం కాని భవనం • రూ.35 లక్షలు వృథా
• ఒక వ్యక్తి కోర్టులో వేసిన పిటిషన్‌తో నిలిచిపోయిన ప్రారంభోత్సవం




ఆరేళ్లయినా ప్రారంభానికి నోచుకోని లక్ష్మీనరసింహస్వామి డార్మెటరీ భవనం.. 2018 లో వేసిన శిలాఫలకం

కోరుకొండ, అక్టోబరు27(ఆంధ్రజ్యోతి): చారిత్రాత్మక కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభు దేవస్థానం దర్శనానికివచ్చే భక్తుల సౌకర్యార్థం గత ఆరు సంవత్సరాల క్రితం 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో సుమారు రూ.35లక్షలు వెచ్చించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండ దిగువన డార్మెంటరీ భవనం నిర్మించారు. ఆ భవనాన్ని ప్రారంభోత్సవ సమయంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అప్పట్లో ప్రారంభోత్సవం వాయిదా వేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆరు సంవత్సరాలు గడిచి ఏడు సంవత్సరంలోకి అడుగు పెట్టినప్పటికీ ఈ డార్మింటరీ భవనం ప్రారంభోత్సవం చేయకపోవడంతో దీని కోసం ఖర్చుపెట్టిన రూ.35లక్షలు భవనం నిరుపయోగంగా పడి ఉండటమే కాకుండా అ సాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి కోరుకొండ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించడం మూలంగా ఈ భవన ప్రారంభోత్సవం ఆగిపోయిందని అన్నవరం దేవస్థానం అధికారులు చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ అటు ప్రభుత్వ యంత్రాంగం కానీ, ఇటు ప్రజాప్రతినిధులు కానీ సరైన శ్రద్ధ తీసుకోకపోవడంతో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన డార్మెంటరీ హాలు ప్రారంభోత్సవానికి నోచుకోకుండా నిరుపయోగంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. కోరినకోర్కెలు తీర్చే శ్రీ లక్ష్మీనరసింహస్వామిగా పేరుగాంచి వెయ్యి సంవత్సరాలకుపైగా చారిత్రాత్మక నేపథ్యం కలిగిన స్వామివారిని దర్శించుకోవడానికి రాష్ట్రంలోని సుదీర్ఘ ప్రాంతాల నుంచి భక్తులు వస్తూ ఉంటారు. కోరుకొండలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు విశ్రమించడానికి కనీస వసతి కూడా కరువైంది. అటు ప్రజా ప్రతినిధులు, ఇటు అధికారులు కోర్టులో కేసు ఉన్నాదని చెప్పడమే తప్ప అసలు ఆ కేసులకు, ఈ డార్మెంటరీ హాలు ప్రారంభించడానికి కారణం ఏమిటని ఎవరూ నిలదీయడంలేదు. అనేక సందర్భాల్లో గ్రామస్తులు, భక్తులు ఈ డార్మెంటరీ హాల్ ప్రారంభోత్సవ విషయమై అటు ప్రజా ప్రతినిధులను, ఇటు అధికారులను కలిసి చెప్పినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఒకవ్యక్తి కోర్టులో వేసిన పిటిషన్ ఉపసంహరింపచేయడంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలం కావడం విడ్డూరంగా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నవరం దేవస్థానం వారు ఇందుకు సంబంధించిన అడ్డంగులు అధిగమించి డార్మెంటరీ భవనం శిథిలా వస్థ కు చేరకముందే భక్తులకు అప్పగించాలని వారు కోరుతున్నారు.



పందలపాకలో జనావాసాల మధ్య ఏర్పాటుకు సిద్ధం చేస్తున్న బ్రాందీషాపు

పందలపాకలో మద్యం షాపు వద్దు

• పంచాయతీ తీర్మానం

బిక్కవోలు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): పందలపాక గ్రామంలోని రావిచెట్టు సెంటర్, ధ్వజస్తంభం మధ్యలో మద్యం షాపు ఏర్పాటు చేయవద్దంటూ పంచాయతీవారు తీర్మానం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ సబ్బారపు పద్మావతి ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పంచాయతీ ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. మద్యం షాపు ఏర్పాటుచేసే ప్రదేశం ప్రాథమిక పాఠశాలకు 95 మీటర్లు, బస్‌షెల్టర్‌కు దగ్గరగాను ఉందని, అలాగే చుట్టుప్రక్కల నివాసాలు ఉంటున్నారని, గ్రామంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి ఈమార్గంలోనే భక్తులు వస్తారని, సంత మార్కెట్‌కు కూడా దగ్గరలో ఉందని అందువల్ల గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పంచాయతీలో చర్చించగా సభ్యులు అందరూ మద్యం షాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారని అందువల్ల ఈషాపును ఏర్పాటు చేయరాదన్నారు. తీర్మానపు కాపీని బిక్కవోలు తహసీల్దార్, ఎస్ఐ, రాజమహేంద్రవరం ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు అందజేశామన్నారు.

తూర్పుగోనగూడెంలో హైడ్రామా

• ప్రభుత్వ స్థల వ్యవహారంలో ఇరువర్గాల మధ్య వివాదం
• మోహరించిన పోలీసులు



సంఘటనా స్థలంలో పోలీసులు

రాజానగరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలో తూర్పుగోనగూడెంలో జాతీయ రహదారికి అనుకుని, శివాలయం చెంతనున్న సుమారు సెంటున్నర ప్రభుత్వ స్థలం గత కొన్నేళ్లగా రాజకీయ రంగులు పులుము కుంటోంది. సదరు స్థలంలో పూర్వం మీరమ్మ అనే భక్తురాలు మఠం ఉండే దని, దీనిలో గ్రామస్థులతో పాటుగా పరిసర ప్రాంతాలకు చెందిన కొంతమంది మహిళలు మంత్రోపదేశం పొందుతూ మంత్రదీక్షలు చేస్తుండేవారు. ఈక్రమంలో ఆమె మరణానంతరం మఠం శిథిలస్థితికి చేరుకుని అనవాళ్లు కాలగమనంలో కరుమరుగైపోయాయి. అనంతరం కొంతకాలం కిందట సదరు స్థలంలో కురెళ్ల వర్గీయులు మీరమ్మ భక్తుల కోసం షెల్టర్ ఏర్పాటు చేసేందు కుగాను నిర్మాణ పనులకు ఉపక్రమించారు. దీంతో గ్రామానికి చెందిన ప్రస్తుతం సర్పంచ్ గళ్లా సత్యశ్రీ వర్గీయులు పనులను అడ్డుకోవడంతో స్థల వ్యవహారం మరుగున పడింది. ఈనేపథ్యంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉండటంతో ఇటీవల సర్పంచ్ వర్గీయులు ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మించే యోచనతో ఆదివారం పనులు ప్రారంభించారు. దీంతో ఇరువర్గాలు సదరు స్థలం వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక వీఆర్వో రాంబాబును సంప్రదించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రస్తుతం ప్రభుత్వ స్థలంగా నమోదైనట్లుగా పోలీసులకు వివరించారు. దీంతో సర్పంచ్ వర్గీయులు బస్‌షెల్టర్ నిర్మాణ పనుల కోసం కొబ్బరికాయలు కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. మరోవైపు కురెళ్ల వర్గీల సహకారంతో మీరమ్మ భక్తులు మీరమ్మ చిత్రపటంతో నిరసన దీక్ష చేపట్టారు.



కొబ్బరికాయులు కొట్టి భూమిపూజ చేస్తున్నగ్రామ సర్పంచ్ గళ్లా సత్యశ్రీ వర్గీయులు

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

• ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 27: రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని పార్టీ ముఖ్యనాయకులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. రాజమహేంద్రవరంలో టీడీపీ సభ్యత్వ నమోదు తీరును ఆదివారం ఆయన పరిశీలన చేశారు. ఈసందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ రూ100తో తీసుకునే సభ్యత్వం ద్వారా రెండేళ్లపాటు కార్యకర్త కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు. సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులంతా పూర్తిస్థాయిలో నిమగ్నమవ్వాలన్నారు. సమిష్టి బాధ్యతగా సభ్యత్వ నమోదు ప్రక్రియను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గోకవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): టీడీపీకి బలమైన కార్యకర్తలే పునాదులని టీడీపీ కాకినాడజిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. మండలంలోని కామరాజుపేట, కొత్తపల్లి, మల్లవరం గ్రామాలలో ఆదివారం జరిగిన పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా సభ్యత్వంతీసుకున్న కార్యకర్తలకు నవీన్ స్వయంగా ధ్రువపత్రాలు అందజేశా రు. కామరాజుపేట, కొత్తపల్లి, మల్లవరం టీడీపీకి కంచుకోట అన్నారు. రూ.100తో పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికీ ప్రమాద బీమా రూ.5 లక్షలు వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జనపరెడ్డి సుబ్బారావు, అడపా భరత్, కన్నబాబు, గాజింగం సత్తిబాబు, పెద్దాడ వెంకన్నదొర, గళ్ళా రాము, బదిరెడ్డి బాబి, సాలెపు నలమహరాజు, అడపా బంగారుబాబు, మండిగ గంగాధర్ పాల్గొన్నారు.



కామరాజుపేటలో జరిగిన పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న నవీన్

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ధవళేశ్వరం, అక్టోబరు27(ఆంధ్రజ్యోతి): ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు ఆదివారం సాయంత్రం పోలీస్‌స్టేషన్లో సీఐ టి.గణేష్ కౌన్సెలింగ్ నిర్వహించి సత్‌ప్రవర్తన కలిగి ఉండాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. అనుమానితులందరిపైన పోలీసుల నిఘా కొనసాగుతుందని హద్దుమీరి ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని, గ్రూపులుగా గొడవలు పడే వారిపై పీడీయాక్ట్ నమోదు చేస్తామన్నారు. అనంతరం స్టేషన్లో విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న సిబ్బందికి వీడ్కోలు పలుకుతూ వారి సేవలు కొనియాడుతూ సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి ప్రసాద్, హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సామర్లకోట వేమగిరి కెనాల్ రోడ్డుకు మోక్షం

• ప్రారంభమైన రోడ్డు మరమ్మతు పనులు



సామర్లకోట వేమగిరి కెనాల్‌రోడ్డులో అనపర్తి వద్ద ప్రారంభమైన మరమ్మతు పనులు

అనపర్తి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : రెండు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకుండా అధ్వానంగా మారిన సామర్లకోట వేమగిరి రహదారికి మోక్షం లభించింది. ఈ రోడ్డు మరమ్మతుల కోసం మూడుభాగాలుగా విభజించిన ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ రోడ్డును గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మరమ్మతులకు పనికిరానంత అధ్వానంగా తయారవడంతో ఈ రోడ్డును మరమ్మతులు చేయించడం పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర కృషి చేస్తున్నా రు. బిక్కవోలు నుంచి కేశవరం వరకు మరమ్మతుల కోసం రూ.6.33కోట్ల నిధులను కూడా ప్రభుత్వం మంజూరు చేయడంతో ఆదివారం దీనికి సంబ ంధించిన పనులను కాంట్రాక్టర్లు ప్రారంభించారు. నెలరోజులలోపున రోడ్డు మర మ్మతు పనులు పూర్తిచేసే దిశగా సాగుతున్నా మని బిక్కవోలు సెక్షన్ జేఈ రాంబాబు తెలిపారు.

ఉపాధ్యాయుల ఆకాంక్షకు అనుగుణంగా విద్యావ్యవస్థ

• ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తిలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని ముఖ్యంగా విద్యా వ్యవస్థకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉపాధ్యాయుల ఆకాంక్షకు అనుగుణంగా విద్యావ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం రాత్రి అనపర్తిలోని వర్తక సంఘ కళ్యాణ మండపంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా, మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని విద్యార్థుల ఆలోచనలకు అను గుణంగా బోధన జరగాలన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్న సత్తి అనురాధ దంపతులను, మండలస్థాయిలో అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సత్కరించారు. ఎమ్ఈవో నల్లమిల్లి సత్తిరెడ్డి, కూటమి నాయకులు సత్తి దేవదానరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, నూతిక బాబూరావు, ఒంటిమి సూర్యప్రకాష్, మామిడిశెట్టి శ్రీను, పలు ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోదండ రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన



శ్రీకోదండ రామాలయం పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఆలయ మాజీ చైర్మన్ మండవిల్లి శివ

రాజమహేంద్రవరంకల్చరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక చందాసత్రంవీధి వైఎంవీఏ హాలు ప్రక్కన శ్రీకోదండ రామాలయం శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణంకోసం ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. శ్రీ విశ్వేశ్వర ఆలయ మాజీ చైర్మన్ మండవిల్లా శివ దంపతుల చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై కొ బ్బరికాయ కొట్టారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ, సిటీ జనసేన ఇన్‌చార్జి అత్తి సత్యనారాయణ, ఇన్నమూరి ప్రదీప్, చాంబర్ అధ్యక్షుడు తవ్వా రాజా,మాజీ కార్పొరేటర్లు ఇన్నమూరి రాంబాబు, వాకచర్ల కృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇల్లూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి దబ్బడ జయరాం, కోశాధికారి చలువాది నాగేశ్వరరావు, డిసంజయ్, ప్రవీణ్, వెదుళ్ళపల్లి సుధీర్, పి.లీల, వెంకటలక్ష్మి, నాని, హైమవతి, అప్పారావు, శ్యామలరావు, సుభాష్, రావు, పాల్గొన్నారు.

కనుల పండువగా అయ్యప్ప పడిపూజ

రాజానగరం, అక్టోబరు27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చక్రద్వార బంధం గ్రామం ఆదివారం అయ్యప్ప దైవ నామస్మరణతో ప్రతిధ్వనించింది. తొలుత తెల్లవారు జామున స్థానిక రామాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గణపతి హోమ క్రతువు కన్నుల పండువగా నిర్వహించారు. బిక్ష అనంతరం గ్రామంలో తల పెట్టిన పేట తుళ్లి ఈ కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆడుతూ, పాడుతూ భక్తి పారవశ్యంతో అందరిలో ఆధ్యాత్మి కానందాన్ని నింపారు. సాయంత్రం అయ్యప్ప పడిపూజా క్రతువును వైభవంగా జరిపించారు. సోడసాని తాతాబ్బాయి, వాడ్రేవు శ్రీనివాసకు మార్ తదితర గురుస్వాములు ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు భవానీభట్ల శ్రీకాంత్ శర్మ వేదమంత్రోచ్ఛలతో పూజా కార్యక్రమాలను జరిపించారు.



చక్రద్వారబంధంలో గణపతి హోమ గుండంలో హోమ ద్రవ్యాలు వేస్తున్న అయ్యప్ప గురుస్వాములు, భక్తులు

జిల్లాలో కబడ్డీ క్రీడాభివృద్ధికి కృషి చేస్తా

• జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చంద్రశేఖరరావు



జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్, రవీంద్రనాథ్, త్రిమూర్తులు, మాజీ ఎమ్మెల్యే రౌతు

రామహేంద్రవరంకల్చరల్, అక్టోబరు 27: జిల్లాలో కబడ్డీ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చంద్రశేఖరరావు, ప్రెసిడెంట్ పి.రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి బురుడి త్రిమూర్తులు తెలిపారు. ఆదివారం స్థానిక రౌతు కల్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశంలో తూర్పుగోదావరిజిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం చైర్మన్‌గా జి.చంద్రశేఖరరావు, ప్రెసిడెంట్‌గా పి.రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శిగా బురిడి త్రిమూర్తులు, ఉపాధ్యక్షుడిగా ఇయ్యపు మాధవ్, పి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా బి.ఏలియా, బి.అర్జున్‌బాబు, కోశాధికారిగా ఎస్వీ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.వీరరాజు, కె.కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సిటీ మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు అభినందించారు. కార్యక్రమంలో సీహెచ్ రాజశేఖర్, ఎస్.నాగరాజు, వీరబాబు, వి. శ్రీనివాస్, ఎస్.గంగాధర్, వాకచర్ల కృష్ణ, తలుపూరి కృష్ణ పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

రాజమహేంద్రవరంకల్చరల్, అక్టోబరు 27: స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద జిత్ మోహన్ మిత్ర కళావేదికలో శివప్రసాదం నూనె గానుగ వారి సౌజన్యంతో ఆనంద్ ఈవెంట్స్ నిర్వహించిన సంగీత విభావరి శ్రోతలను అలరించింది. గాయనీ గాయకులు వి.గంగా కిశోర్, వై.గంగాధర్, రవి ఈవెంట్స్ వైజాగ్), నూకల గోవింద రావు, సిద్ధార్థ, బి.పద్మజ, హేమాంబిక, జీవీ లలితకుమారిలు, తమ గాన మాధుర్యంతో శ్రోతలను ఉర్రూతలూగించారు. అనంత రం ప్రముఖ గాయకుడు, నటుడు జిత్‌మోహన్ మిత్ర గాయకుడిగా 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సభ్యులచే సత్కారం జరిగింది.

కర్ణాటక గాత్రకచేరి

స్థానిక దానవాయిపేట శ్రీ పాండురంగ స్వామి ఆలయ ప్రాగణంలో ఆదివారం సాయంత్ర సంగీత లహరి కళావేదికపై కర్ణాటక సంగీత గాత్ర కచేరీ శ్రోతలను అలరించింది. అయ్యగారి సోమేశ్వరరావు జయకుమారి దంపతుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ సంగీత సభలో ఎం.శ్రీధర్(మృదంగం), చిట్టా కార్తీక్(వీణ), అనపిండి అనిల్ కుమార్(ఘటం) టీం పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి



అంబేడ్కర్ భవన్‌లో సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యక్షుడు మస్తాన్, చిట్టిబాబు, సభ్యులు

రాజమహేంద్రవరంకల్చరల్, అక్టోబరు 27 : స్థానిక అంబేడ్కర్ భవనంలో ఆదివారం ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.చిట్టిబాబు మాట్లాడుతూ 90శాతం దివ్యాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబును దేశద్రోహం పేరుతో నల్లచట్టం పేరుతో 10 సంవత్సరాలు నాగపూర్ జైల్లో బంధించారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.మురళికుమార్, జువ్వల రాంబాబు, సంజీవరావు, ఎల్వీ ప్రసాద్, మచ్చ నాగయ్యబాలాజీ, గణేశ్వరరావు, రవీంద్రబాబు, కోణాల లాజర్, జోజి,ఆచంట వరప్రసాద్, జాన్‌రాజు, తదితరుల పాల్గొని ప్రసంగించారు. అనంతరం సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పించారు.

ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం

• 100 మంది దంపతులకు ఉచిత త్రీడీ టెస్టులు



వైద్య శిబిరంలో కౌన్సెలింగ్ నిర్వహి స్తున్నడాక్టర్ అరుణాదేవి

అనపర్తి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : అనపర్తి సీడీఆర్ ఆసుపత్రిలో ఆదివారం ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం నిర్వహించారు. సంతాన లేమితో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యురాలు ఐవీఎఫ్ స్పెషలిస్ట్ కర్రి భాందవి ఆధ్వర్యంలో డాక్టర్ అరుణాదేవి, ఆశా నిర్మల సుమారు వంద జంటలకు వైద్య పరీక్షలు నిర్వహించారు అవసరమైన రోగులకు త్రీడీ స్కానింగ్ టెస్టులతోపాటు పలు రక్తపరీక్షలు నిర్వహించారు. అవకాశాలు ఉన్న జంటలకు వైద్యులు కౌన్సెలింగ్ నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఎక్సైజ్ దాడుల్లో 35 లీటర్ల సారా స్వాధీనం

కోరుకొండ, అక్టోబరు27(ఆంధ్రజ్యోతి): కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గుమ్ముళ్ళూరులో నాటుసారా తయారీ అమ్మకాలు సాగిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 35 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా సారా తయారీకి సిద్ధం చేసిన 400లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీ కోసం ఉపయోగించే పాత్రలను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ అడబాల సతీష్ తెలిపారు. అసిస్టెం ట్ కమిషనర్ ఆధ్వర్యంలో జిల్లాలోని నాటుసారా స్థావరాలపై ఉధృతంగా దాడులు జరుగుతాయని తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది డి.తంబారావు, అప్పారావు, ఎ.జనార్ధన్ పాల్గొన్నారు.





గోదావరిలో విహారం.. అబ్బా ఎంత బాగుంటుందో.. అదే విహరిస్తూ తినడం ఉంటే ఇంకా బాగుంటుందనిపిస్తుందా..! కూటమి ప్రభుత్వం ఆ ఆనందాన్ని నిజం చేసింది.. పర్యాటక అభివృద్ధిలో భాగంగా గోదావరిలో ఫ్లోటింగ్ రెస్టారెంట్ ఏర్పాటు చేసింది.. 170 మంది ఒకేసారి గోదావరిని ఆస్వాదిస్తూ తినేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. శనివారం ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించగా..భక్తుల నుంచి అశేష స్పందన కనిపించింది.. అదే విధంగా ఆదివారం ఫ్లోటింగ్ రెస్టారెంట్‌ను ఆరంభించారు.. ఇప్పుడిప్పుడే మెల్లమెల్లగా పర్యాటక అభివృద్ధికి అడుగులు వేస్తున్నారు. - వివరాలు మెయిన్‌లో

గోదావరిపై తేలుతూ..తిందాం!

ఏప్రిల్ నుంచి కొత్త టూరిజం పాలసీ : మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం,అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గోదావరిలోని బ్రిడ్జిలంకలో సిల్వర్ స్వాన్,ఆహ్వానం కిచెన్ ఫ్రాంచైజీస్ ఆధ్వర్యంలో ఓఅండ్ఎం విధానంలో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జిని ఆదివారం ప్రారంభించి మాట్లాడారు.వచ్చే ఏప్రిల్ నుంచి కొత్త టూరిజం పాలసీ అమల్లోకి వస్తుందని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంలో అభివృద్ధి చేస్తామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలోని దేవాదాయ, అటవీ శాఖ, వైద్య, పర్యాటక శాఖలతో కలిసి రాష్ట్రంలో ఎకో, అడ్వంచర్, వెల్‌నెస్, టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫ్లోటింగ్ రెస్టారెంట్ పర్యాటకులకు మధురానుభూతి కలిగిస్తుందన్నారు. ఆహ్వానం ఫ్రాంచైజీస్ దేశీయంగా మహానగరాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు.సీఎం చంద్రబాబు హయాంలో తాము పర్యాటక రంగాన్ని ఓ మంచి ఆదాయమార్గంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందే అవకాశాలు ఇక్కడ ఉన్నాయన్నారు.విశాఖపట్నం చిత్ర పరిశ్రమకు అనుకూలమన్నారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఈడీ ఎ.పద్మావతి,జీఎం రాజారామ్, ఆర్‌డీ స్వామినాయుడు, టూరిజం డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు,డీటీఎం పి.వెంకటాచలం,ఆహ్వానం కిచెన్ ఫ్రాంచైజీస్ ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.



గోదావరిలో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ రెస్టారెంట్.. జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్ చిత్రంలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ తదితరులు

కేజీ కందిపప్పు రూ.67కే

- వచ్చే నెల రేషన్‌తో పంపిణీ
- జిల్లాకు 574 టన్నుల దిగుమతి

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని రేషన్‌కార్డు హోల్డర్లకు వచ్చే నెల 1నుంచి కేజీ కందిపప్పు ఇవ్వనున్నారు.గతంలో కూడా కందిపప్పు ఇచ్చేవారు. అయితే కందిపప్పు ధర భారీగా పెరగడంతో వైసీపీ ప్రభుత్వం పంపిణీని అస్తవ్యస్తం చేసింది. అంతే కాకుండా లబ్ధిదారులకు పంపిణీ చేయడం ఆపేసింది.చివరకు రేషన్ కందిపప్పు తినడానికి ప్రజలు ఇష్టపడడం లేదనే ప్రచారం కూడా చేసింది. ఎవరైనా అడిగితే, అధికారులు అదిగో వస్తుంది.ఇదిగో వస్తుందని అని చెబుతూ దాట వేసేవారు. తర్వాత బయట మార్కెట్‌లో సరఫరా ఏజెన్సీలే పెద్దల ప్రోద్బలంతో అమ్మేసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కందిపప్పు కూడా సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసినప్పుడు కందిపప్పు ప్యాకెట్ల తూకాలలో తేడాలు రావడం, నాసిరకం పప్పు ఉండడం గమనించారు. అంతే కాకుండా గొడౌన్లలో దాచిన పప్పును వెనక్కి రప్పించారు. ఇదిలా ఉండగా దీపావళి వెళ్లిన వెంటనే నవంబరు ఒక నుంచి మొదలయ్యే రేషన్ పంపిణీలో కందిపప్పు ఇవ్వనున్నారు.ఈ మేరకు జిల్లాకు 574 టన్నుల కందిపప్పు వచ్చింది. జిల్లాలోని 5.75 లక్షల మంది రేషన్‌కార్డు దారులకు ఒక్కో కార్డుకు ఒక కేజీ వంతున పంపిణీ చేయనున్నారు. మార్కెట్‌లో అధికంగా ధర ఉన్నప్పటికీ రేషన్ ద్వారా కేవలం రూ.67కే కేజీ కందిపప్పు ఇవ్వనున్నారు.

నేడు పీజీఆర్ఎస్

కలెక్టరేట్‌లో అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం రూరల్ , అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) :జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్, మండల స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం యథాతథంగా నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ ,ఇతర జిల్లా అధికారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్‌లో ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరిస్తారని తెలిపారు.రెవెన్యూ, మునిసిపల్,మండలస్థాయి అధికారులు ఆయా కార్యాలయాలకు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు.




ఎస్పీ నరసింహ కిశోర్

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు మీరవద్దు

- లైసెన్స్ ఉంటేనే విక్రయించాలి
- నివాస ప్రాంతాల్లో షాపులొద్దు
- సమస్యలపై డయల్ 112 : ఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో లైసెన్స్‌లు కలిగిన వారు మాత్రమే నిబంధనలకు లోబడని బాణసంచా తయారీ,విక్రయాలు చేయాలని ఎస్పీ డి.నరసింహకిశోర్ పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీపావళి నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచిం చారు. జిల్లా అంతటా దీపావళి మందుగుండు సామగ్రి స్టోరేజ్ గొడౌన్లు, అమ్మ కాలు జరిగే ప్రదేశాలు తనిఖీ చేశామ న్నారు. బాణసంచా గొడౌన్లు, షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలన్నారు.ప్రతి బాణసంచా దుకాణం వద్ద అగ్నిమాపక యంత్రాలు, తగినంత పొడిఇసుక,నీళ్ల అందుబాటులో ఉండాలన్నారు. లైసెన్సులు కలిగి ఉన్న విక్రయదారులు లైసెన్సులేని వ్యాపారులకు బాణసంచా విక్రయించి,తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి లైసెన్సు దారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా రహస్యంగా మందుగుండు సామగ్రి తయారు చేస్తున్నట్టు గాని,నిల్వ ఉంచినట్టు గాని సమాచారం ఉంటే 112కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



వంటింటికి.. దీపావళి!

ఉచితం సిలిండర్ వస్తుందా? రాదా.. వస్తే ఎవరికి..చాలా కాలంగా మహిళల్లో ఒక్కటే టెన్షన్.. ఆ టెన్షన్‌కు కూటమి ప్రభుత్వం పులిస్టాప్ పెట్టింది.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కొక్క పథకానికి దీపం వెలిగిస్తున్నారు.. రేపటి నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అందుబాటులోకి రానుంది.. సీఎం చంద్రబాబు వంటింటికి ఆర్థిక భరోసా ఇచ్చారని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మహిళల ఇంటి ఖర్చులు తగ్గించడానికి ఉమ్మడి రాష్ట్రంలో 'దీపం' పథకం ఆనాడు అమల్లోకి తెచ్చాం. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుంది. దీపం పథకం దీపావళి పండుగకు ఇళ్లల్లో వెలుగులు తెస్తుంది.వంట గ్యాస్ కోసం ఖర్చు చేసే డబ్బులను గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. అందుకే ఆర్థిక సమస్యలు ఉన్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టాం. - సీఎం చంద్రబాబు

31నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు

- నెరవేరిన కూటమి హామీ
- దీపావళికి దీపం పథకం
- మూడు సిలిండర్లకు ఓకే
- రేపటి నుంచి బుకింగ్స్
- 31 నుంచి సిలిండర్లు
- డీలర్‌కు చెల్లిస్తే..ఖాతాకు జమ
- జిల్లాలో 5 లక్షల లబ్ధిదారులు
- ఇంకనూ పూర్తికాని ఈకేవైసీ

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

ఎన్నికల హామీల అమలు విషయంలో కూటమి ప్రభుత్వం స్పష్టతతో అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్‌ని అమల్లోకి తీసుకొస్తోంది.ఈ క్రమంలో సూపర్ సిక్స్‌లో మహిళలకు ఇచ్చిన తొలి హామీని దీపావళి నుంచి అమల్లోకి తీసుకొస్తోంది.ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఉచిత సిలిండర్ తీసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తోంది.ప్రస్తుతం గ్యాస్ బండ ధర రూ.876లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.25 పోను రూ.851 పూర్తిరాయితీ ఉంటుంది. ఏడాదికి 3 సిలిండర్లు తీసుకోవచ్చు.వాస్తవానికి దీపం పథకాన్ని గత టీడీపీ హయాం లో అమల్లోకి తెచ్చారు.ఇప్పుడు మళ్లీ ఉచిత సిలిండర్లను ఇవ్వనుండడంతో గృహిణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జిల్లాలో లక్ష మంది లబ్ధిపొందనున్నారు.

రేపటి నుంచి బుకింగ్స్

ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఈ నెల 29 నుంచి బుకింగ్స్ ప్రారంభించనున్నారు. దీపావళి (31) రోజున రాష్ట్ర స్థాయిలో సీఎం చంద్రబాబు లాంచనంగా ప్రారంభించిన వెంటనే మొదటి ఉచిత సిలిండర్‌ని ఇళ్లకు డెలివరీ చేస్తారు. ఉచిత సిలిండర్ బుక్ చేసుకోగానే ఒక ఎస్ఎంఎస్ లబ్ధిదారుడి ఫోన్ నెంబరుకు వెళతుంది. ఆన్‌లైన్‌లో గ్యాస్ సిలిండర్ ధర చెల్లించాలి. పట్టణాల్లో 24 గంటల్లో, గ్రామాల్లో 48 గంటల్లోపు ఆ సొమ్ము డీబీటీ విధానంలో లబ్ధిదారుడి ఖాతాలో జమవుతుంది. విధివిధానాలపై ఇప్పటికే ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పౌర సరఫరాల శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ ఉచిత సిలిండర్లలో మొదటి బండను మార్చి 31వ తేదీ లోపు, రెండోది జూలై 31, మూడోది నవంబరు 31వ తేదీలోపు ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఎదురైతే ఇబ్బంది పడకుండా ప్రభుత్వం టోల్ ఫ్రీ నెం.1967ని ఏర్పాటు చేసింది. లబ్ధిదారులు ఆ నెంబరులో సంప్రదించవచ్చు

ఈ-కేవైసీ అయితేనే ఉచితం..

ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందడానికి లబ్ధిదారులు వారికి సిలిండర్ సరఫరా చేస్తున్న గ్యాస్ డీలర్ వద్ద ఈ-కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది.జిల్లాలో సుమారు 5,53,000 తెల్లకార్డుదారులు ఉన్నారు. ప్రస్తుతం ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌తో కలిపి మొత్తం 41 డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో దీపం పథకం కింద సింగిల్ సిలిండర్లు 162702, డబుల్ సిలిండర్లు 23506 ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే పెద్ద సంఖ్యలో ఈ-కేవైసీ కావాల్సి ఉంది. మంగళవారం నుంచి బుకింగ్ ప్రారంభమవుతుంది. అంటే సోమవారం ఒకరోజే ఈ-కేవైసీకి సమయం ఉంటుంది. దీంతో పౌర సరఫరాల అధికారుల్లో హైరా నా మొదలైంది.ఎల్‌పీజీ కనెక్షను ఉన్న తెల్లరేషను కార్డుదారులకు ఈ-కేవైసీ పూర్తిచేయాలని ఆయా డీలర్లకు సూచించారు. ఈ-కేవైసీ చేయించుకోవాల్సిన వినియోగదారులు లక్షల్లో ఉండడంతో ఇబ్బందులు పడకుండా యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది.పౌర సరఫరాల జిల్లా అధికారి జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు 1,06,772 మాత్రమేనని చెప్పారు. డబుల్ సిలిండర్లు 12 వేలు, ఉజ్వల కనెక్షన్లు 23 వేలు ఉన్నాయన్నారు.ఈ లెక్క ప్రకారం చూస్తే తెల్లరేషను కార్డుదారులకు ఆయన చెప్పిన గ్యాస్ కనెక్షన్ల సంఖ్యకు పొంతన కుదరకపోవడం గమనార్హం. అధికారులు పూర్తిగా సమాయత్తం కాకపోతే మహిళల నుంచి ప్రభుత్వంపై విమర్శలు వచ్చే అవకాశం ఉంది.అందువల్ల ప్రజా ప్రతినిధులు తమ బాధ్యత నిర్వర్తించాల్సిన అవసరం ఉంది.

మండలాల్లో రేషన్‌కార్డులు

మండలం	రేషన్‌కార్డులు
అనపర్తి	22184
బిక్కవోలు	21942
చాగల్లు	20262
దేవరపల్లి	24828
గోకవరం	22334
గోపాలపురం	20621
కడియం	28450
కోరుకొండ	26607
కొవ్వూరు	32484
నల్లజర్ల	26723
నిడదవోలు	33303
పెరవలి	22486
రాజమండ్రి రూరల్	50042
రాజమండ్రి అర్బన్	82513
రాజానగరం	35875
రంగంపేట	19332
సీతానగరం	23831
తాళ్లపూడి	16467
ఉండ్రాజవరం	23321
మొత్తం	553605

న్యూలైఫ్ హాస్టల్‌పై నివేదిక ఇవ్వండి : కలెక్టర్ 10



కార్పొరేట్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన జట్టు సభ్యులతో మంత్రి దుర్గేష్

క్రికెట్ విజేత ఎస్పీ 11 జట్టు

- నియోజకవర్గానికో క్రికెట్ స్టేడియం నిర్మిస్తాం : మంత్రి దుర్గేష్
- ముగిసిన కార్పొరేట్.. ప్రభుత్వ ఉద్యోగుల టోర్నమెంట్

రాజమహేంద్రవరంసిటీ,అక్టోబరు27(ఆంధ్రజ్యోతి): క్రీడల ప్రోత్సాహానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను రూపొందించాయని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.రాజమహేంద్రవరం ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలో గ్రౌండ్స్‌లో బజాజ్ గ్లాడియేటర్స్ ఆధ్వర్యంలో గత రెండు నెలల కాలంగా జరుగుతున్న కార్పొరేట్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. టోర్నమెంట్‌లో 8 జట్లు పాల్గొన్నాయి. ఎస్పీ 11 , కలెక్టర్ 11 జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. నిర్ణీత 20 ఓవర్లకు ఎస్పీ 11 జట్టు 165 పరుగుల చేసింది. కలెక్టర్ 11వ జట్టు 165 పరుగులను ఛేదించలేకపోయింది.దీంతో ఎస్పీ 11 జట్టు విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవ సభకు హాజరై విన్నర్ ,రన్నర్ జట్లుకు మంత్రి దుర్గేష్ బహుమతి ప్రధానం చేశారు. పోటీల్లో మ్యాన్‌ఆఫ్ ది సిరీస్‌గా వెంకటేష్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా రవి, బెస్ట్ బౌలర్‌గా సీఐ వెంకటేష్ నిలిచారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో క్రీడాకారుల కోసం మినీ స్టేడియంలు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఇటీవల నిడదవోలులో ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.కార్పొరేట్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులను ఒకతాటిపైకి తెచ్చి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన బాలాజీ, జేకేలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు వై.శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ తేజ, విన్నర్ జట్టు కెప్టెన్ సీఐ వెంకటేష్, రన్నర్ జట్టు కెప్టెన్ బాపిరాజు ,ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కోరుకొండ మండలంలో రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం



రఘుదేవపురంలో పట్టుబడులు

ధర లేక దిగాలు!

- దళారి చెప్పిందే రేటు
- నష్టపోతున్న అన్నదాతలు
- బస్తాకు రూ.300 లాస్
- కొనుగోలు కేంద్రాల్లేక ఇక్కట్లు
- అయోమయంలో రైతులు

కోరుకొండసీతానగరం,అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : అష్టకష్టాలు పడి పంట పండించారు.. చివరకు అమ్ముకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. దిగుబడి తగ్గిన నేపథ్యంలో కనీసం మద్దతు ధరకైనా ధాన్యం అమ్ముకుందామంటే ధర కూడా తగ్గిపోవడంతో ధాన్యపు రైతు దిగులు చెందుతున్నాడు.ధాన్యం ఉంచుకుందామంటే గొడౌన్లు లేకపోవడం, పంట కోయకుండా ఉందామంటే గాలివానలు ఎప్పుడొస్తాయో తెలియక రైతులు కోతలకు దిగుతున్నారు. ఇదే అదునుగా కమీషన్ వ్యాపారులు చెప్పిందే రేటుగా మారింది. మరో వైపు ప్రభుత్వం సాంబ, సన్న బియ్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. వాళ్ళు చెప్పినదే ధరగా ఉంటుంది.కోరుకొండ, సీతానగరం మండలాల్లోని పలు గ్రామాల రైతులు ధాన్యపు రాశులను ఆర్అండ్‌బీ రోడ్లపైన పోసి మద్దతు ధరకు కళ్ళు కాయలు కాసేలా చూస్తున్నారు

దిగుబడుల్లేవ్..ధరా లేదు..

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి అధిక వర్షాల కారణంగా రైతులకు కష్టాలు ఆరంభమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి నెలా రెండు మూడు అల్పపీడనాల కారణంగా అధిక వర్షాలు కురిశాయి.దీంతో ఈ ఏడాది వరి దిగుబడి గణనీయంగా తగ్గింది.గతేడాది ఎకరానికి 40 కాటాల నుంచి 50 కాటాల వరకు దిగుబడి వచ్చింది. ఈ ఏడాది ఎకరానికి 30 కాటాలు కూడా రావడం కష్టమైపోందని రైతు వాపోతున్నాడు. ఒక ఎకరాలో ధాన్యం పండించడానికి రూ.40 వేలు ఖర్చయినట్టు రైతులు చెబుతున్నారు. అధిక వర్షాల కారణంగా సగటున ఒక్కో ఎకరానికి 10 నుంచి 15 కాటాల ధాన్యం దిగుబడి తగ్గింది.ఉన్న ధాన్యాన్ని అయినా మంచి ధరకు అమ్ముకుందామంటే దళారులంతా సిండికేట్‌గా మారి ధర తగ్గించేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సాంబ పండించడానికి ఎకరాకు రూ.30 వేలు ఖర్చవుతుండగా శిస్తులు సొలుకు రూ.40 వేలు కట్టాల్సి వస్తోంది. గతేడాది కాటా రూ.1800లకు అమ్మితే ఈ ఏడాది రూ.1450లు మాత్రమే పలుకుతోంది. దీంతో చిన్న సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది ఎకరాకు సుమారు రూ.25 వేల వరకు ఆదాయం పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


బస్తాకు రూ.300లాస్

అక్టోబరు నెల ప్రారంభంలో సాంబ బీపీటీ 5204, సాంబ మసూరి, పయ్యే సాంబ వంటి సన్నవీడు రకాలను రైతులు ఎక్కువగా పండించారు.వాటిని ప్రభుత్వానికంటే ప్రైవేట్ వ్యాపారులే ఎక్కువ ధరకు కొంటారని రైతులు ఆశించారు. అయితే మొదట్లో 75 కేజీల బస్తా ధాన్యాన్ని రూ.1700లకు కొన్న వ్యాపారులు కోతలు పెరిగే సమయానికి సిండికేట్‌గా మారి కాటా ధరను రూ.1700 నుంచి రూ.1400లకు తగ్గించారు.దీంతో ఒక్కో కాటా ధాన్యానికి రూ.300లు వంతున రైతులు నష్టపోయారు. పచ్చి ధాన్యాన్ని ఆరబెట్టుకుని నిల్వ చేసి అమ్ముకుందామంటే వాతావరణం సహకరించక తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. దిగుబడి లేక.. సరైన ధర లేక రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలో ఇంతవరకు ఎక్కడా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారుల ఇష్టారాజ్యంగా మారిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.



కోటసత్తెమ్మకు పూజలు

నిడదవోలు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : కోటసత్తెమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి విశేష పూజలు చేశారు.ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై దూపహారతి, నిత్యా ర్చన, లలితా పారాయణం, సహస్రనామ కుంకుమ పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి క్షీరనివేదన మహానివేదన చేశారు. ప్రత్యేక పూలఅలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కళకళలాడింది.ఆదివారం అమ్మవారికి రూ.1,41,251ల ఆదాయం లభించినట్టు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్య ప్రకాష్,చైర్మన్ రవిశంకర్ తెలిపారు.



కదలివచ్చిన.. కలెక్టరమ్మా

అస్సాగో పరిశ్రమ బాధితుల గోడు వినేందుకు కలెక్టరమ్మ కదలివచ్చారు.. ఆదివారమైనా పరిశ్రమను పరిశీలించారు.. లోటుపాట్లను పరిశీలించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. - వివరాలు 10లో

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

ఘనంగా కుంతిదేవి అమ్మవారి ఉత్సవాలు

గోపాలపురం, అక్టోబరు 27: స్థానిక పెద్దగూడెంలో కుంతిదేవి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా కుంతిదేవి అమ్మవారిని పురవీధుల్లో బాణసంచాకాల్పులు, తీన్‌మార్ డప్పులతో ఆదివారం ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రెండవ రోజు అమ్మవారిని నక్కిర్లమ్మ, సోమాలమ్మ చెరువలో నిమజ్జనం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో గొంతేలమ్మ ఊరేగింపు

ఉండ్రాజవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఉండ్రాజవరం గ్రామంలో గొంతేలమ్మ అమ్మవారి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనపై అమ్మవారిని పుర వీధుల్లో ఊరేగించారు. వివిధ వేషధారణలు, నృత్యాలుతోపాటు బ్యాండు మేళాలు, భేరీ నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్థానిక నాయకులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో జాతరను నిర్వహించారు.

ఉమా చోడేశ్వరస్వామికి లక్ష బిళ్వార్చన

కొవ్వూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : కొవ్వూరు పట్టణంలోని పాతవూరులో ఉన్న శ్రీ ఉమా చోడేశ్వరస్వామికి లక్ష బిళ్వార్చన నిర్వహించారు. ఆదివారం ఉండ్రాజవరం గ్రామానికి చెందిన ఏలూరుపాటి సత్యకృష్ణ, సుబ్బలక్ష్మీ దంపతులు పీటలపై కూర్చుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి గణపతిపూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, రుద్రహోమం, అమ్మవారికి శ్రీసూక్త విధానంలో కుంకుమ పూజలు, స్వామివారికి లక్ష బిళ్వార్చన చేశారు. అనంతరం దేవతామూర్తులను విశేష అలంకరణ చేసి నీరాజనమంత్ర పుష్పాలు సమర్పించారు. ఆలయ అర్చకులు కౌతవరపు బాను, దేవరకొండ సాయిప్రసాద్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మేడూరి ప్రసాదరావు, ముప్పి శ్రీరామచంద్రమూర్తి, గరిమెళ్ళ సత్యనారాయణ, శర్మ, చిరవూరి సుబ్రహ్మణ్యం, తిప్పాభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, వై.వి.వి.సత్యనారాయణమూర్తి, దామరాజు సచ్చిదానంద, చట్టి వెంకటరమణరావు, బాలప్ప ప్రసాద్, పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పడుతూ..లేస్తూ వెళ్లాల్సిందే!

● అస్తవ్యస్తంగా చాగల్లు-నిడదవోలు ఆర్‌అండ్‌బీ రోడ్డు

● పట్టించుకోని అధికారులు



గోతులతో నిండి అధ్వానంగా ఉన్న చాగల్లు-నిడదవోలు ఆర్‌అండ్‌బీ రోడ్డు

చాగల్లు, అక్టోబరు 27: చాగల్లు, నిడదవోలు ఆర్‌అండ్‌బీ రోడ్డు పలుచోట్ల ఛిద్రమై కచ్చా రోడ్డులా తలపిస్తోంది. పలుచోట్ల ఛిద్రమైన ఈ రోడ్డుపై ప్రయాణం చాలా ఇబ్బందికరంగా ఉందని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. స్థానిక సెంటర్‌లో ఏర్పడిన పెద్ద గోతులను యువకులు పడగొట్టిన ఇంటి వ్యర్థాలు ఇటుకలు, సిమెంట్ వంటి వ్యర్థాలువేసి సరిచేశారు. మీనానగరం చర్చి సమీపంలో కొన్నిచోట్ల రోడ్డుపై పెద్దగోతులు ఏర్పడి వర్షం వచ్చినపుడు నీరుచేరి గోతుల్లో పడుతున్నారు. పంగిడి నుంచి నిడదవోలు వర కు చాలాచోట్ల రోడ్డుపై గోతులు పడి వాహనదారులు తీవ్రఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంవలన ఛిద్రమైన రోడ్డును ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వంలోనైనా ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతు లు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గోతులను కంకరతో పూడ్చే విధంగానైనా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నా రు. ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

● రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం నిడదవోలు మండలం కోరుమామిడి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వంలో రైతులకు ఎంతో అన్యాయం జరిగిందని గతంలో అప్పటి ప్రభుత్వం నిర్ణయించిన మిల్లుకే రైతాంగం ధాన్యాన్ని పంపవలసి వచ్చేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రైతులు తమ ధాన్యాన్ని తమకు నచ్చిన మిల్లుకు పంపుకోవచ్చని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక క్వింటాకు 2183 రూపాయల మద్దతు ధర ఇవ్వగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒక క్వింటాకు 2300 రూపాయలు ఇస్తుందన్నారు. నిడదవోలు పట్టణ మండలంలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, కొవ్వూరు ఆర్‌డిఓ రాణి సుస్మిత, సివిల్ సప్లయిస్ డిఎమ్ రాధిక, పలు శాఖల అధికార్లు రైతులు పాల్గొన్నారు.



నిడదవోలు మండలం కోరుమామిడిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

● చిన్నారితో సహా ఒకరికి తీవ్రగాయాలు, మరొకరికి స్వల్పగాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాయి రాజశేఖర్

గోపాలపురం, అక్టోబరు 27: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో తండ్రికి కుడికాలు, కుమార్తెకు కుడికాలు తుంటిభాగం విరిగిపోయిన సంఘటన మండలంలోని జగన్నాధపురం గ్రామశివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కరిచర్లగూడెం గ్రామానికి చెందిన రాయి రాజశేఖర్ కొయ్యలగూడెం మండలం అచ్యూతపురం గ్రామంలో తన అత్తారింటివద్ద ఉన్న కుమార్తె కుమారుడ్ని అక్షయ, మధుకిరణ్‌ను తీసుకుని రావడానికి వెళ్లి కరిచర్లగూడెం వస్తుండగా మార్గమధ్యలో జగన్నాధపురం శివారులో ఉన్న సచివాలయం ఎదురుగా వచ్చేసరికి గోపా లపురం వైపు నుంచి జంగారెడ్డిగూడెం వైపు స్కూటీపై వస్తున్న వ్యక్తి వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. స్థానికుల సాయంతో రాజశేఖర్‌తోపాటు కుమార్తె అక్షయ, కుమారుడు మధుకిరణ్‌లను 108 వాహనంలో కొయ్యలగూడెం ప్రైయివేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా గాయాలపాలైన మరో వ్యక్తిని మరో 108వాహనంలో జంగారెడ్డిగూడెం ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో సంఘటన ప్రదేశంలో ఉన్న రెండు ద్విచక్రవాహనాలను గోపాలపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఏపీటీఎఫ్ విరాళం

కొవ్వూరు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): ఏపీటీఎఫ్‌కు ఉపాధ్యాయుడు టి. జాన్‌బాబు రత్నం రూ. 10వేలు విరాళాన్ని అందజేశారు. కొవ్వూరు అచ్చాయమ్మకాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న టి. జాన్‌బాబు రత్నం పదవీ విరమణ వీడ్కోలు సభ ఆదివారం నిర్వహించారు. ఏపీటీఎఫ్ కొవ్వూరుశాఖ ఆధ్వర్యంలో జాన్‌బాబు రత్నం దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పదవీ విరమణ సందర్భంగా జాన్‌బాబు రత్నం ఏపీటీఎఫ్‌కు రూ. 10వేలు విరాళాన్ని జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావుకు అందజేశారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్, రిటైర్డ్ డివైఈవో పద్మనాభశాస్త్రిలు మాట్లాడుతూ జాన్‌బాబడు రత్నం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సలీం, జాని మాష్టార్, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమిటీ వేశాం.. సమస్యలు పరిష్కరిస్తాం

అస్సాగో ఇథనాల్ పరిశ్రమ కాలుష్య కారకాలపై నిజ నిర్ధారణ చేస్తాం

గుమ్మళ్లదొడ్డిలో పర్యటించిన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి

వేరేచోటకు తరలించాలని వేడుకున్న స్థానికులు



గుమ్మళ్లదొడ్డి గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి



ఎంపీటీసీ సత్యవతిని చట్టుముట్టిన స్థానికులు

గోకవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో అస్సాగో ఇథనాల్ పరిశ్రమ ద్వారా తలెత్తుతున్న ఇబ్బందుల తొలగింపునకు తగిన చర్యలు తీసుకుంటామని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కాలుష్యకారక పరిశ్రమను తరలించాలని డిమాండు చేస్తూ ఐదు రోజులు నిరవధిక దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిశ్రమ సమీపంలో ఉన్న ఎస్సీ పేటలో కలెక్టర్ ఆదివారం కలియతిరిగారు. పరిశ్రమ నుంచి వస్తున్న దుర్వాసన, శబ్దాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అనంతరం రామాలయం వద్దకు చేరుకుని దీక్ష చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్, సామాజిక ఉద్యమనేత పాటంశెట్టి సూర్యచంద్ర, ఆమె సతీమణి శ్రీదేవి, బాధితులతో మాట్లాడారు. అధికారులు, స్థానికులతో కూడిన ఓ కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇందులో పి.ప్రదీప్‌కుమార్ (పరిశ్రమల శాఖ సహాయ సంచాలకుడు), ఆర్‌.త్రినాద్, శేఖర్ (పరిశ్రమల తనిఖీ విభాగం), జి.స్వాతి (పర్యావరణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), గ్రామస్తుల తరపున సీహెచ్ చినబాబు, బూలా అబ్బులు, ఎ.కృష్ణప్రసాద్, రెడ్డి నారాయణ, పెద్ది నాగలక్ష్మి వున్నారు. వారంతా పరిశ్రమ లోపల, బయట ఏం జరుగుతోందో తెలుసుకుంటారని చెప్పారు. ఏఏ పదార్థాలను వినియోగిస్తున్నారు... తద్వారా వచ్చే వ్యర్థ పదార్థాలు, వ్యర్థ నీటిని బయటకు తరలించేందుకు యాజమాన్యం ఏఏ చర్యలు చేపట్టిందో కమిటీ ద్వారా బహిర్గతమవుతుందన్నారు. పరిశ్రమ నుంచి దుర్వాసన వస్తోందా, వస్తే ఎంతమేర వెదజల్లుతుందో కమిటీ నిజ నిర్ధారణ చేస్తుందన్నారు. కమిటీ ఇచ్చిన నివేదిక ద్వారా పరిశ్రమ నిర్వాహకులపై తదుపరి చర్యలు ఉంటాయని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు.

కాగా కలెక్టర్ వస్తున్నారని సమాచారం తెలుసుకున్న గుమ్మళ్లదొడ్డి, అచ్యుతాపురం, బావాజీపేట, వెదురుపాక గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు గుమ్మళ్లదొడ్డి చేరుకున్నారు. ఇథనాల్ పరిశ్రమ వల్ల పడుతున్న ఇబ్బందులను ఆమెకు స్వయంగా తెలియజేయాలనే కుతూహలాన్ని ప్రదర్శించారు. ఇప్పటికే అనేక మంది రోగాలబారిన పడ్డారని బాధితులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన పరిశ్రమను తక్షణం వేరే ప్రాంతానికి తరలించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. కాగా తాము ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్నా స్థానిక ఎంపీటీసీ పత్తా లేకుండా పోయారంటూ గ్రామస్తులు మండిపడ్డారు. కలెక్టర్ పర్యటన ముగిసిన అనంతరం అక్కడే ఉన్న ఎంపీటీసీ కోట సత్యవతిపై స్థానికులు తిరగబడ్డారు. పరిశ్రమ నిర్వహణను వ్యతిరేకిస్తూ ఉద్యమం చేస్తుంటే మీరు ఏమయ్యారని నిలదీశారు. అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకుని ఎంపీటీసీని ఇంటికి పంపించేయడంతో వివాదం సద్దుమణిగింది.



దూబచర్ల న్యూ లైఫ్ హాస్టల్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ గంగాధర్

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

• స్పందించిన కలెక్టర్ ప్రశాంతి • హుటాహుటిన వైద్య శిబిరం

• మూడు రోజుల కొనసాగింపు

నల్లజర్ల, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): దూబచర్ల గాంధీకాలనీలోని న్యూ లైఫ్ హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రైవేట్ హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత శీర్షికన వచ్చిన కథనంపై జిల్లా కలెక్టర్ ప్రశాంతి స్పందించారు. వెంటనే డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటేశ్వరరావును నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో ఆదివారం న్యూ లైఫ్ హాస్టల్‌లో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 15 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయగా 8 మందికి రింగ్ వార్మ్ ఇన్‌ఫెక్షన్(టినియా కార్పొరిస్) ఉన్నట్టు నిర్ధారించారు. కొంత మందికి స్కేబీస్ ఉన్నట్టు, మరికొంత మందికి చిన్నపాటి వ్యాధులతో బాధపడుతున్నట్టు నివేదిక రూపొందించారు.

అపరిశుభ్రంగా హాస్టల్ పరిసరాలు : 180 మంది ఉంటున్న హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, సిబ్బంది సైతం శుభ్రంగా లేకపోవడంతో వ్యాధులు వస్తున్నాయని, యాజమాన్యానికి కొన్ని సూచనలు చేశామన్నారు. సాధారణ పరిస్థితి వచ్చే వరకు హాస్టల్‌లో మూడు రోజులు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని నల్లజర్ల పీహెచ్‌సీ డాక్టర్ గంగధర్‌ను ఆదేశించామని డీఎంఅండ్‌హెచ్‌వో తెలిపారు.



గోపవరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి దుర్గేష్

గుబ్బాలమ్మకు మంత్రి దుర్గేష్ పూజలు

నిడదవోలు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): గోపవరం గ్రామంలోనున్న గుబ్బాలమ్మ ఆలయంలో ఆదివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్ పూజలు చేశారు. విజయదశమి ముగింపోత్సవాల సందర్భంగా అమ్మవారి ప్రాంగణంలో జరిగిన అన్న సమారాధనలో ఆయన భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరేపల్లి భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ పంచదార దుర్గా ప్రసాద్, ఆరేపల్లి చిన నంగాలు, ఆలయ మేనేజర్ నామా సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల ఆసుపత్రి సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ : మద్దిపాటి

నల్లజర్ల, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న నల్లజర్ల ప్రభుత్వ ఆసుపత్రి (పీహెచ్‌సీ) కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా అప్‌గ్రేడ్ అవుతుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా గెలిచిన వెంటనే జూలై 8న ముఖ్యమంత్రి చంద్రబాబుకు నల్లజర్ల ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయలు, అప్‌గ్రేడ్ చేసి 100 పడకల ఆసుపత్రి చేయ్యాలని ప్రతిపాదనలు పంపగా తొలి దశలో 30 పడకల ఆసుపత్రి అనుమతులు వచ్చాయన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబులకు పలుసార్లు మొరపెట్టుకున్నట్లు చెప్పారు. తొలి దశలో సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసి 30 పడకల ఆసుపత్రికి అనుమతులు ఇచ్చిన ముఖ్యమంత్రి కి, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

నిడదవోలులో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



సభ్యత్వ నమోదు దృశ్యం

నిడదవోలు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవడం, కొత్త నమోదులు వేగవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం నిడదవోలులోని 19, 20 వార్డులలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు జరిపారు. పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, అస్మత్ వినోదు, లింగోలు వెంకటేశ్వరరావు, ఉసురుమర్తి నాగరాజు, బైపే రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కలశాలతో అయ్యప్పస్వాముల ఊరేగింపు

నిడదవోలు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో ఆదివారం అయ్యప్ప మాలదారులు కలశ పూజ నిర్వహించారు. దీనికి ముందు గ్రామంలో అయ్యప్ప మాలదారులు కలశాలతో గ్రామ వీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప గురుస్వామి కనుమూరి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మందకృష్ణ పర్యటన విజయవంతం చేయాలి

కొవ్వూరు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): మందకృష్ణ మాదిగ రాజమహేంద్రవరం పర్యటనను విజయవంతం చేయాలని వక్తలు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని కె.జి.ఎమ్ పాఠశాలలో ఎంఆర్‌పిఎస్, ఎంఈఎఫ్, వివిధ పార్టీల మాదిగ నాయకులు, కుల పెద్దల సమావేశం నిర్వహించారు. నవంబరు 2న రాజమహేంద్రవరంలో జరగనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనం, మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పెనుమాక జయరాజు, కండెల్లి భీష్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

పెరవలి అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సూచించారని పీసీసీ జనరల్ సెక్రెటరి అరిగెల అరుణ కుమారి తెలిపారు. విజయవాడలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక సమస్యలపై వారానికి రెండుసార్లు ప్రజల మధ్యలో తిరగాలని సూచించారని ఆమె తెలిపారు.

బైక్ చోరీపై కేసు నమోదు

కొవ్వూరు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు బైక్ దొంగతనం చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్‌ఐ కె.జగన్మోహనరావు తెలిపారు. పట్టణంలోని మెరకవీధికి చెందిన జాన శ్రీ వెంకట దుర్గాప్రసాద్ 2023 జూలై 10న రాత్రి ఇంటిముందు బైక్ పార్క్ చేశాడు. ఉదయం లేచి చూసేసరికి బైక్ లేకపోవడంతో పలుచోట్ల గాలించినా కనిపించకపోవడంతో పట్టణ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

స్వయం ప్రతిపత్తితో యువత రాణించాలి




పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆంధ్ర సుగర్స్ జెఎండి పెండ్యాల అచ్చిబాబు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): యువత ఉద్యోగ అవకాశాలు కోసం ఎదురు చూడ కుండా స్వయం ప్రతిపత్తితో వ్యాపార రంగంలో అడుగులు వేసి ఆదర్శంగా నిలవాలని ఆంధ్ర సుగర్స్ జేఎండి పెండ్యాల అచ్చిబాబు అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చాగల్లుకు చెందిన బి.భానురామ్ ప్రారంభించిన డిఎంఆర్‌పి ఇంటీరియల్ డిజైనింగ్ వర్క్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అచ్చిబాబు, ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఇంటి అలంకరణకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సామాన్యులకు అందుబాటులో ఇంటీరియల్ డిజైనింగ్ అవసరమన్నారు. ఆ దిశగా ఆలోచించిన భానురామ్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటి సభ్యులు కంటమణి రామకృష్ణారావు, సూరపనేని చిన్న, మద్దిపట్ల శివరామకృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, నాదెళ్ళ శ్రీరామ్, సూర్యదేవర రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

గురువును సత్కరించిన పూర్వ విద్యార్థులు

తాళ్లపూడి, అక్టోబరు 27: గురువు అంటే సుంకవల్లి బలరామయ్యలా ఉండాలని తామంతా ఆయన దగ్గర విద్య నభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నామని మండలంలోని అన్నదేవరపేట అల్లూరి సూరన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 50 సంవత్సరల క్రితం చదివిన పూర్వ విద్యార్థులు తెలిపారు. ఆదివారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు ఉన్నత పాఠశాల వేదికగా ఆనాటి సైన్సు బియిడి టీచర్‌గా పనిచేసిన సుంకవల్లి బలరామయ్యను విద్యార్థుల పాలిట బొబ్బిలి పులిలా, వెత్తం మాస్టారుగా, గుద్దులు వేసే మాస్టారుగా ఎన్నో మరువలేని జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఘనంగా సత్కరించారు. పూల బొకేలతో, గజమాలలతో, శాలువాలతో ముంచెత్తారు. సుంకవల్లివద్ద చదివిన విద్యార్థులు నేడు సమాజంలో గౌరవమైన జడ్జీలుగా, ఇంజనీర్లుగా, కాంట్రాక్టర్లుగా, ఉపాధ్యాయులుగా ఉన్నత స్థాయిలోకి వెళ్లిన వారంగా ఒకే వేదికపైకి వచ్చిఆందోత్సవాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు మాస్టారుతో బెత్తంతో కొట్టించుకుని మరోసారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు.



మాట్లాడుతున్న జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సువర్ణరాజు

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు వేగవంతం

దేవరపల్లి, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు వేగవంతం చేయాలని జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సువర్ణరాజు అన్నారు. దేవరపల్లిలో ఆదివారం జనసేన పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఓటరు నమోదు నవంబర్ 6వ తేదీ వరకు ఉంటుందని నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి 10వేల మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు చేయించటం జరుగుతుందని ఈ ఓటరు నమోదు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా చేసుకోవచ్చన్నారు. ఆఫ్‌లైన్ ద్వారా ఇచ్చే అప్లికేషన్‌లు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అందజేయా లన్నారు. ఎన్‌డీఏ ఉమ్మడి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్‌ను నియమించటం జరిగిందని అతన్ని మెజారిటీతో గెలిపించుకోవడానికి గ్రాడ్యుయేట్ ఓటర్లను ఎక్కువగా నమోదు చేయించాలని నాయకులు, కార్యకర్తలకు సువర్ణరాజు పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాల మేరకు గ్రాడ్యుయేట్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కాట్నం గణేష్, దాకారపు నరసింహమూర్తి, పోసిన గణపతి, జనసేన నాయకులు చప్పటి శివనాగప్రసాద్, కవల సీతారత్న సూర్యకుమారి, మాధవరపు వెంకటేశ్వరరావు, అడబాల మణికంత, పోలుమాటి నాని, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ స్ర్కీన్1	: వెనమ్
వై.స్ర్కీన్2	: జనక అయితే కనక
దేవిశ్రీ(గాయత్రి)	: మార్టిన్
అనన్య	: పొట్టేల్
నిడదవోలు	
వీ మ్యాక్స్	: దేవర
రాధాకృష్ణ	: వెనమ్
శ్రీగణపతి	: విశ్వం
దేవరపల్లి	
శ్రీరామ్‌నాథ్ సినీ మ్యాక్స్	: పొట్టేల్
త్రినాథ్ సినీ మ్యాక్స్	: పొట్టేల్